News Daily

ఎడిటర్ :

B. ఉపేందర్

cknews7484@gmail.com

Visit in :
www.cknewstv.in

CK
చంద్ర కాంత్


CK NEWS

తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :269 | ఖమ్మం | సోమవారం, నవంబర్ 2, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



సిక్కుల గాయాలపై కాంగ్రెస్ మళ్లీ ఉప్పు చల్లింది!

- 1984 అల్లర్ల వార్షికోత్సవం రోజే ఢిల్లీలో ర్యాలీ ఎందుకు?
- కాంగ్రెస్, రాహుల్ గాంధీపై అమిత్ షా తీవ్ర విమర్శలు
- వేలాది మంది సిక్కులను సజీవ దహనం చేశారు
- బాధితులకు మోదీ ప్రభుత్వం న్యాయం చేసిందని వెల్లడి
- సోనియా గాంధీ ప్రధాని కల నెరవేరదంటూ వ్యాఖ్యలు

ఇది ప్రకృతి కరువు కాదు..
కాంగ్రెస్ తెచ్చిన కరువు!



- రైతు కుటుంబాలకు అండగా ఉంటాం.. మరో ఏడాది ధైర్యంగా ఉండండి
- ఆదిలాబాద్ రైతు గర్జన సభలో కేటీఆర్ ధ్వజం
- తలమడుగులో ఆత్మహత్య చేసుకున్న నలుగురు రైతుల కుటుంబాలకు పరామర్శ
- బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ తరఫున రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం
- కాళేశ్వరం నీటిని వినియోగించకపోవడంతోనే సాగునీటి ఇబ్బందులని ఆరోపణ
- రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ అమలుపై ప్రభుత్వాన్ని నిలదీత
- క్రాప్ హాలిడే నుంచి ఐటీ హాలిడే వరకు.. రాష్ట్రంలో అన్నింటికీ సెలవులంటూ సెటైర్లు

ఆదిలాబాద్

తెలంగాణలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రకృతి వైపరీత్యాల కంటే కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని.. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువని మండిపడ్డారు. రైతులకు పెట్టుబడి సాయం అందక, యూరియా కొరత, విద్యుత్ సరఫరా సమస్యలు, పంటల కొనుగోళ్లలో ఇబ్బందులతో అన్నదాతలు అప్పులపాలవుతున్నారని ఆరోపించారు. రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల మైదానంలో నిర్వహించిన బీఆర్ఎస్ 'రైతు గర్జన' బహిరంగ సభలో ఆయన - మిగతా3లో



ప్రతి క్షణం యుద్ధానికి సిద్ధంగా ఉండాలి!

- వాయుసేనను మరింత బలోపేతం చేయడమే లక్ష్యం
- కొత్త చీఫ్ ఎయిర్ మార్షల్ ఆశుతోష్ దీక్షిత్ స్పష్టీకరణ
- స్వదేశీ యుద్ధ విమానాలు, ఆయుధ వ్యవస్థలకు పెద్దపీట
- డ్రోన్లు, ఏఐ, సైబర్ దాడులను ఎదుర్కొనేలా సన్నద్ధత
- త్రివిధ దళాల మధ్య సమన్వయానికి ప్రత్యేక ప్రాధాన్యం

పేదల ఓట్లే బీజేపీ టార్గెట్టా?

- మోదీని రావణుడితో పోల్చిన రేవంత్ రెడ్డి..
- ఢిల్లీకి 'వానర సేన' వచ్చిందంటూ వ్యాఖ్యలు!
- ఓట్ల చోరీకి వ్యతిరేకంగా పోరాటం
- పేదలు, దళితులు, ఆదివాసీలు, మైనార్టీల ఓట్ల తొలగింపునకు కుట్ర: ఆరోపణ
- ఎస్ఐఆర్ పేరుతో 13.5 కోట్ల ఓట్లు తొలగించారని వ్యాఖ్య
- మరో 20 కోట్లకు చేరే ప్రమాదం ఉందని ఆందోళన
- రామలీలా మైదానంలో ఇండియా కూటమి 'ఓట్ బచావో.. దేశ్ బచావో' సభ



న్యూఢిల్లీ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీని రావణుడితో పోలుస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రావణుడిని ఓడించేందుకు శ్రీరాముడికి సహకరించిన వానర సేన తరహాలో.. మోదీని ఓడించేందుకు తెలంగాణ నుంచి కాంగ్రెస్ కార్యకర్తల సేన ఢిల్లీకి వచ్చిందని వ్యాఖ్యానించారు. ఆదివారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. అనంతరం ఇండియా కూటమి నిర్వహించిన 'ఓట్ బచావో.. దేశ్ బచావో' ర్యాలీలో పాల్గొనేందుకు కార్యకర్తలతో కలిసి రామలీలా మైదానానికి బయలుదేరారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై, ఎన్నికల సంఘం తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. రామాయణాన్ని ప్రస్తావిస్తూ రేవంత్ రెడ్డి తన - మిగతా3లో

పట్టాలెక్కేందుకు భారత్ తొలి బుల్లెట్ రైలు సిద్ధం!

- వచ్చే ఏడాది మే-జూన్‌లో ట్రయల్ రన్..
- ఢిల్లీ-వారణాసి మధ్య 3.5 గంటల్లో ప్రయాణం
- స్వదేశీ బుల్లెట్ రైలు తయారీ దృశ్యాలు విడుదల
- పరీక్షల అనంతరం ప్రధాని చేతుల మీదుగా ప్రారంభం
- వడోదర-ముంబై ప్రయాణం గంటన్నరలోనే!





జ్ఞానేశ్ కుమార్‌కు జైలు తప్పదు!

- మోదీ, షాలకు పదవులు రావడానికి ఆయనే కారణం
- సీఈసీపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు.. ఎన్నికల వ్యవస్థను ధ్వంసం చేశారు
- ఓట్ల చోరీతోనే బీజేపీ విజయాలు సాధించిందని వ్యాఖ్య
- అదానీ ప్రయోజనాల కోసమే కేంద్రం పనిచేస్తోందని ఆరోపణ
- రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఇండియా కూటమి పిలుపు

ఫోన్ ట్యాపింగ్ కేసులో
మరో మలుపు!

- హరీశ్‌రావుపై సిద్దిపేటలో కొత్త ఎఫ్ఐఆర్
- పంజాగుట్ట నుంచి సిద్దిపేట వన్‌టౌన్‌కు బదిలీ
- క్రైమ్ నంబర్ 496/2026తో కేసు నమోదు
- అదనంగా ఆరు సెక్షన్లు జోడింపు
- ఏ1గా హరీశ్‌రావు.. ఏ2గా మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు
- తనతో పాటు భార్య ఫోన్లను ట్యాప్ చేశారంటూ చక్రధర్‌గౌడ్ ఫిర్యాదు

సిద్దిపేట

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావుపై సిద్దిపేట వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కొత్తగా ఎఫ్ఐఆర్ నమోదైంది. గతంలో హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసును భౌగోళిక పరిధి కారణంగా సిద్దిపేటకు బదిలీ చేయడంతో అక్కడి పోలీసులు కొత్త క్రైమ్ నంబర్‌తో కేసు నమోదు చేశారు. పాత ఎఫ్ఐఆర్‌లో లేని మరో ఆరు సెక్షన్లను అదనంగా చేర్చడం ఈ పరిణామంలో ప్రాధాన్యత సంతరించుకుంది. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో గతంలో క్రైమ్ నంబర్ 1205/2024తో నమోదైన కేసు సిద్దిపేట వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయింది. - మిగతా3లో

సర్వే దెబ్బకు ఓటు హక్కు
గల్లంతు!



- ఊరెళ్లిన కుటుంబాల ఓట్లకూ కోత
- గడువులోపు పత్రాలు ఇవ్వలేదని లక్షల ఓట్ల తొలగింపు
- ఫారం-6తో పాటు డిక్లరేషన్‌పై సంతకం తప్పనిసరి
- తప్పుడు ధ్రువీకరణ ఎందుకు ఇవ్వాలంటూ బాధితుల ఆవేదన
- హైదరాబాద్‌లో భారీగా తగ్గిన ఓటర్ల సంఖ్య



హైదరాబాద్

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ పలువురి ఓటు హక్కుకు గండికొట్టిందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. సర్వే సమయంలో అందుబాటులో లేకపోవడం, నిర్ణీత గడువులో ఎన్యూమరేషన్ పత్రాలు సమర్పించలేకపోవడం వంటి కారణాలతో కుటుంబాలకు కుటుంబాలే ఓటు హక్కు కోల్పోయిన పరిస్థితులు వెలుగులోకి వస్తున్నాయి. తల్లి మరణంతో స్వగ్రామానికి వెళ్లిన కుటుంబంలో పది ఓట్లు తొలగిపోగా, వివాహ వేడుకకు బంధువుల ఊరికి వెళ్లిన మరో కుటుంబం ఓటర్ల జాబితా నుంచి పూర్తిగా కనుమరుగైంది. తిరిగి ఓటరుగా నమోదు చేసుకునేందుకు ప్రయత్నిస్తున్న బాధితులకు డిక్లరేషన్ ఫారం కొత్త సమస్యగా మారింది. భోలక్‌పూర్‌కు చెందిన సాయిబాబా కుటుంబంలో ఎస్ఐఆర్‌కు ముందు 11 మంది ఓటర్లు ఉండగా, సర్వే అనంతరం ఒక్కరి పేరు - మిగతా3లో

ఓటమిని జీర్ణించుకోలేక
కుట్రలు!

- ఎన్నికల్లో ఓటమితో రాజ్యాంగ సంస్థలపై విమర్శలు
- రాహుల్ గాంధీపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ తీవ్ర ఆరోపణలు
- కాంగ్రెస్‌లో వంశపారంపర్య పాలన కొనసాగుతోందని విమర్శ
- 1984 సిక్కుల ఊచకోతపై కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలని డిమాండ్
- 'లోక్‌తంత్ర బచావో.. అరాచక్ హటావో' పేరుతో బీజేపీ పాదయాత్రలు

ఓట్ల చోరీతోనే బీజేపీ విజయాలు..

ఎన్నికల సంఘంపై ఇండియా కూటమి ధ్వజం!
సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తక్షణమే తొలగించాలని డిమాండ్
మోదీని సాగనంపి రాజ్యాంగాన్ని కాపాడాలని ఖర్గే పిలుపు



పేదల ఓట్లే బీజేపీ టార్గెట్టా?

-మొదటిపేజీ తరువాయి

వ్యాఖ్యలకు వివరణ ఇచ్చారు. శ్రీలంకలో రావణుడిని ఓడించేందుకు శ్రీరాముడికి సహకరించడానికి వానర సేన తరలివెళ్లినట్లుగానే, రావణుడి లాంటి మోదీని ఓడించేందుకు తెలంగాణ నుంచి తమ వానర సేన ఢిల్లీకి చేరుకుందని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, ఓటు హక్కును కాపాడేందుకు ఈ పోరాటం చేపట్టినట్లు పేర్కొన్నారు. తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు ఢిల్లీకి చేరుకున్నారని తెలిపారు. రైళ్ల ఏర్పాట్ల విషయంలో చివరి నిమిషంలో ఇబ్బందులు ఎదురైనా కార్యకర్తలు వెనక్కి తగ్గలేదన్నారు. ప్రత్యేక రైళ్ల కోసం ప్రయత్నించినప్పటికీ రైల్వే శాఖ నుంచి సహకారం అందలేదని ఆరోపించారు. అయినప్పటికీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఢిల్లీకి చేరుకోవడం వారి పోరాట స్ఫూర్తికి నిదర్శనమని పేర్కొన్నారు.

ఎస్ఐఆర్ పేరుతో ఓట్ల తొలగింపు కుట్ర: రేవంత్

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో పేదల ఓటు హక్కును దెబ్బతీసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో పేదలు, దళితులు, ఆదివాసీలు, గిరిజనులు, మైనార్టీలు, మహిళల ఓట్లను లక్ష్యంగా చేసుకుంటున్నారని విమర్శించారు. దేశవ్యాప్తంగా ఇప్పటికే 13.5 కోట్ల ఓట్లు తొలగించారని, ఈ సంఖ్య మొత్తం 20 కోట్లకు చేరే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఓటు అనేది ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్నారు. అర్హులైన పౌరుల పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగితే వారు ప్రజాస్వామ్య ప్రక్రియకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో పేదల ఓట్లను తొలగించేందుకు కుట్ర జరుగుతోందన్నది ఆయన ప్రధాన ఆరోపణ.



కులం, మతం పేరుతో ప్రజల్లో విభజన:

కులం, మతం, భాష, ప్రాంతాల పేరుతో ప్రజలను విభజించి మోదీ మూడోసారి ప్రధానమంత్రి అయ్యారని రేవంత్ రెడ్డి విమర్శించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 400కు పైగా స్థానాలు సాధిస్తే రాజ్యాంగాన్ని మార్చి, రిజర్వేషన్లను రద్దు చేసే ప్రమాదం ఉందంటూ అప్పట్లో ప్రతిపక్షాలు చేసిన ప్రచారాన్ని ఆయన ప్రస్తావించారు. ప్రజలు బీజేపీకి సొంతంగా మెజార్టీ రాకుండా తీర్పు ఇచ్చారని అన్నారు. అప్పటి నుంచి దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, మహిళలపై కేంద్రం కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తోందని ఆరోపించారు.

ఎన్నికల సంఘం ద్వారా ఓటర్ల జాబితాలో మార్పులు చేయించి బీజేపీకి అనుకూలంగా రాజకీయ ప్రయోజనం పొందాలని చూస్తోందని విమర్శించారు. ప్రధానమంత్రి మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తీరును కూడా ఆయన ప్రశ్నించారు. ఓటు హక్కును కాపాడుకోవడానికి దేశవ్యాప్తంగా ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

బీజేపీ ఎదురుదాడి.. కాంగ్రెస్ తీరుపై విమర్శలు

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రధానమంత్రిని రావణుడితో పోల్చడం అవమానకరమని ఖండించింది. ప్రజలను కులం, మతం పేరుతో విభజించడం కాంగ్రెస్ రాజకీయాల్లో భాగమని ఎదురుదాడి చేసింది. రాజకీయ విమర్శలు చేయడంలోనూ హుందాతనం పాటించాలని హితవు పలికింది.

మరోవైపు, ఎస్ఐఆర్ ద్వారా 13 కోట్ల మంది ఓటర్ల పేర్లు తొలగించారన్న ప్రతిపక్షాల ఆరోపణలను బీజేపీ గతంలోనే తోసిపుచ్చింది. మృతిచెందినవారు, నివాసాలు మారినవారు, డూప్లికేట్ నమోదులు, ఆచూకీ లభించని వారి వివరాలు కూడా ఈ సంఖ్యలో ఉన్నాయని బీజేపీ నేతలు వివరణ ఇచ్చారు. అర్హులైన ఓటర్లు తమ పేర్లను తిరిగి నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. దీంతో ఓటర్ల జాబితా సవరణపై అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ వివాదం కొనసాగుతోంది.

ఢిల్లీ వేదికగా ఇండియా కూటమి శక్తిప్రదర్శన

కాగా, ఆదివారం ఢిల్లీలోని రామలీలా మైదానంలో ఇండియా కూటమి 'ఓట్ బచావో.. దేశ్ బచావో' పేరుతో భారీ సభ నిర్వహించింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ సహా పలువురు ప్రతిపక్ష నాయకులు పాల్గొన్నారు. ఓటర్ల జాబితా సవరణలో అక్రమాలు జరుగుతున్నాయంటూ ఎన్నికల సంఘాన్ని నిలదీశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఓటు హక్కు పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని ప్రతిపక్ష నేతలు ప్రకటించారు

ఇది ప్రకృతి కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు!

-మొదటిపేజీ తరువాయి

ప్రసంగించారు. రైతు గర్జన సభకు ముందు కేటీఆర్ బోథ్ నియోజకవర్గంలోని తలమడుగు మండలంలో పర్యటించి ఇటీవల ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలను పరామర్శించారు. లక్ష్మణ్, గుర్రాల ప్రతాప్‌రెడ్డి, పశుల హాసన్న, రాజేశ్వర్‌రెడ్డి కుటుంబ సభ్యులను కలిసి వారికి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ తరఫున రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం చెక్కులను అందజేశారు. ఒక్క తలమడుగు మండలంలోనే నలుగురు రైతులు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పార్టీ తరఫున బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని, వారికి న్యాయం జరిగే వరకు పోరాడతామని భరోసా ఇచ్చారు.

కాళేశ్వరం నీటిని వాడుకుంటే కరువు వచ్చేది కాదు

కాళేశ్వరం ప్రాజెక్టును సక్రమంగా వినియోగించుకుని ఉంటే రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు వచ్చేవి కావని కేటీఆర్ అన్నారు. ఈ ఏడాది గోదావరి, పెన్‌గంగ, ప్రాణహిత నదుల ద్వారా భారీగా నీరు వచ్చినప్పటికీ దాన్ని వినియోగించుకోకుండా సముద్రంలోకి వదిలేశారని ఆరోపించారు. గోదావరిలో సుమారు 750 టీఎంసీల నీరు ప్రవహించిందని పేర్కొన్నారు. కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద పంపులు నడిపి నీటిని ఎత్తిపోస్తే ఎస్సారెస్పీతో పాటు చెరువులను నింపుకునే అవకాశం ఉండేదన్నారు. గత జూన్ 19న కేసీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు అక్కడికి వెళ్లి ప్రభుత్వానికి ఈ విషయాన్ని వివరించినప్పటికీ పట్టించుకోలేదని విమర్శించారు. రాజకీయ విభేదాలను పక్కనపెట్టి రైతుల ప్రయోజనాల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును వినియోగించాలని సూచించినట్లు తెలిపారు. శ్రీశైలం, కన్నెపల్లి పంప్‌హౌస్‌ల వద్ద పంపులు ఆన్ చేయకపోవడంతో వానాకాలం పంటలకు నష్టం వాటిల్లిందని ఆరోపించారు. సుమారు 35 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని పేర్కొన్నారు. రైతులు పంటలు కోల్పోయి అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

రైతుబంధు, రైతుబీమా ఎక్కడ?

కేసీఆర్ పాలనలో తెలంగాణ దేశానికే అన్నపూర్ణగా మారిందని కేటీఆర్ గుర్తుచేశారు. రైతుబంధు ద్వారా సాగు పెట్టుబడి సాయం అందించామని, రైతుబీమా పథకం ద్వారా రైతు మరణిస్తే కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం 15 రోజుల్లోపు అందేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రస్తుతం రైతుబీమా ప్రీమియం చెల్లింపులపైనా నిర్లక్ష్యం జరుగుతోందని ఆరోపించారు. రైతు భరోసా, రైతుబీమా, పంటల కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం లేదని విమర్శించారు.

రుణమాఫీ విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని కేటీఆర్ ఆరోపించారు. తొలుత రూ.50 వేల కోట్లతో రుణమాఫీ చేస్తామని చెప్పి, ఆ తర్వాత ప్రకటించిన మొత్తాలను క్రమంగా తగ్గించారని విమర్శించారు. బడ్జెట్‌లో పేర్కొన్న నిధులు, ప్రభుత్వం చెల్లించామని చెబుతున్న మొత్తాల మధ్య వ్యత్యాసం ఉందని, మిగిలిన రైతుల రుణమాఫీపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

రేవంత్‌రెడ్డికి హాలిడే ఇస్తే లొల్లి పోతుందా?

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని అన్ని రంగాలు సంక్షోభంలోకి వెళ్లాయని కేటీఆర్ ఎద్దేవా చేశారు. "క్రాప్ హాలిడే, ఫీజు రీయింబర్స్‌మెంట్ హాలిడే, పవర్ హాలిడే, నిర్మాణ రంగానికి హాలిడే, పరిశ్రమలకు హాలిడే, ఐటీ రంగానికి హాలిడే.. చివరకు రైతుబంధుకు కూడా హాలిడే ప్రకటించారు. ఇన్ని హాలిడేలు ఎందుకు? రేవంత్‌రెడ్డికి హాలిడే చెబితే రాష్ట్రంలో లొల్లి పోయి ప్రశాంతత రాదా?" అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకుంటేనే రాష్ట్రంలో మళ్లీ ప్రశాంత వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు తమ రాజకీయ ప్రయోజనాల కోసమే పనిచేస్తున్నాయని ఆరోపించారు.



ఆదిలాబాద్‌లో బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీ ఉన్నప్పటికీ రైతుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని విమర్శించారు. "బడే బాయ్, చోటే బాయ్ ఒక్కటయ్యారు. ఢిల్లీలో బీజేపీ, హైదరాబాద్‌లో కాంగ్రెస్ ప్రజలను దోచుకుంటున్నాయి" అని వ్యాఖ్యానించారు.

మరో ఏడాది ధైర్యంగా ఉండండి

కేసీఆర్ హయాంలో పదేళ్లపాటు తెలంగాణలో శాంతి, సోదరభావం, సంతోషకరమైన వాతావరణం ఉండేదని కేటీఆర్ అన్నారు. బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుకలు, కేసీఆర్ కిట్ వంటి పథకాలు నిలిచిపోయాయని విమర్శించారు. రైతు కుటుంబాలు మనోధైర్యం కోల్పోవద్దని, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వారికి అండగా ఉంటారని చెప్పారు. "మరో ఏడాది ధైర్యంగా ఉండండి.. ఆ తర్వాత కేసీఆర్ తిరిగి అధికారంలోకి వస్తారు. రైతులకు మళ్లీ భరోసా కల్పిస్తాం" అని అన్నారు. తలమడుగు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించే వరకు పోరాటం కొనసాగించాలని స్థానిక నాయకులకు సూచించారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని, రైతుబంధు నిధులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రైతులను సమీకరించి రాష్ట్రవ్యాప్తంగా వరుసగా సభలు నిర్వహిస్తామని హెచ్చరించారు. తన ప్రసంగం ముగింపులో తెలంగాణ జెండా, గులాబీ జెండాను తిరిగి ఎగురవేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదిలాబాద్ కవి గూడ అంజన్న పాటను ప్రస్తావిస్తూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని మరోసారి చాటాలని కోరారు.

తెలంగాణకు ప్రధాని మోదీ ఏం ఇచ్చారు..

బీజేపీకి ఎందుకు ఓటేయాలి.. బడే బాయ్ -- చోటే బాయ్ బంధంపై కేటీఆర్ ఫైర్

కాంగ్రెస్, బీజేపీ నేతలు ఒక్కటై ఆదిలాబాద్ ప్రజలకు అన్యాయం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దోపిడీకి పాల్పడుతుంటే.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మౌనంగా ఉంటోందని ఆరోపించారు. ఆదిలాబాద్ రైతు గర్జన సభలో మాట్లాడిన కేటీఆర్.. 'బడే బాయ్.. చోటే బాయ్ ఇద్దరూ ఒక్కటయ్యారు. దొంగ చీకటి ఒకటైపోయింది. ఇద్దరూ మంచి అండర్‌స్టాండింగ్‌తో వ్యాపారాలు చేసుకుంటున్నారు' అంటూ కాంగ్రెస్, బీజేపీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదిలాబాద్‌లో బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీ ఉన్నప్పటికీ ఒక్కరోజైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని గట్టిగా నిలదీశారా? అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ ప్రజాప్రతినిధులు ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. 'బడే బాయ్.. చోటే బాయ్ దోనో ఏక్ హోగే. బడే మియా తో బడే మియా.. చోటే మియా సుభానల్లా అన్నట్టుగా ఇద్దరూ ఒక్కటైపోయారు. దొందూ దొందే.. ఇద్దరిలో ఎవరినీ నమ్మొద్దు' అని వ్యాఖ్యానించారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఆయన కుటుంబ సభ్యులు తాంసి, బేలా మండలాల్లో ఇండస్ట్రియల్ జోన్ పేరుతో దోపిడీకి పాల్పడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఆ దోపిడీకి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సహకరిస్తోందని విమర్శించారు. రేవంత్‌రెడ్డి దోపిడీ చేస్తుంటే బీజేపీ పెద్దలు కళ్లు మూసుకుని కూర్చుంటున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు తోడు దొంగలుగా వ్యవహరిస్తున్నారని అన్నారు.

'లచ్చులో లచ్చన్న.. ఈ లుచ్చగాళ్ల రాజ్యంలో బిచ్చగాళ్ల బతుకులు'

ఆదిలాబాద్ జిల్లా ముద్దుబిడ్డ, మహాకవి గూడ అంజన్న రాసిన పాటను కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. 'లచ్చులో లచ్చన్న.. ఈ లుచ్చగాళ్ల రాజ్యంలో బిచ్చగాళ్ల బతుకాయే లచ్చులో లచ్చన్న' అంటూ అంజన్న రాసిన పాటలోని పంక్తులను ఉటంకించారు. కేసీఆర్ పాలనలో బంగారంలా మెరిసిన తెలంగాణ.. ఇప్పుడు కాంగ్రెస్, బీజేపీ మోసాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితికి చేరిందని విమర్శించారు. రైతులు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి ఏర్పడిందన్నారు. 'ఈ మోసగాళ్ల ఉచ్చులో పడి ఆదిలాబాద్ గోస పడుతోంది' అని వ్యాఖ్యానించారు.

'15 లక్షలు రాలే.. 15 వేలూ రాలే'

ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరి బ్యాంకు ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని చెప్పారని కేటీఆర్ గుర్తుచేశారు. ఆ హామీ ఎవరికైనా నెరవేరిందా? అని ప్రశ్నించారు. 'చోటే బాయ్ చెప్పిన రూ.15 వేలు కూడా ఎవరికీ రాలేదు. ఇద్దరూ జూటా మనుషులే' అని విమర్శించారు. బీజేపీ నేతలు చెప్పే డబుల్ ఇంజన్ పాలనపై కూడా కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 'ఏమన్నా మాట్లాడితే డబుల్ ఇంజన్ అంటారు. ఏం డబుల్ ఇంజన్? అయితే జుమ్లా.. లేకపోతే హమ్లా. అంతే తప్ప డబుల్ ఇంజన్ లేదు.. మన్ను లేదు' అని ఎద్దేవా చేశారు.

ఆదిలాబాద్‌లో బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీ ఉన్నప్పటికీ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఫ్యాక్టరీని ఎందుకు తెరవడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. సీసీఐని తుక్కు కింద అమ్ముతున్నా బీజేపీ ప్రజాప్రతినిధులు ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. సీసీఐ కోసం పోరాడుతున్నది మాజీ మంత్రి జోగు రామన్న ఒక్కరేనని అన్నారు. గతంలో ఆదిలాబాద్‌కు వచ్చిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. సీసీఐని తిరిగి ప్రారంభించి, రెండు వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని కేటీఆర్ గుర్తుచేశారు. 'అప్ హమారే కో ఓట్ దో.. హమ్ ఆప్కో సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జో దో హజార్ లోగో కో నౌకరీ దేగీ.. హమ్ ఉస్కో ఫిర్ సే చాలు కరేంగే' అని చెప్పారని గుర్తుచేశారు. ఇప్పుడు మాత్రం సీసీఐని తుక్కు కింద అమ్ముతున్నారని విమర్శించారు. 'మా జోగు రామన్నకు ఉన్న ఫికర్ మీకెందుకు లేదు ఎమ్మెల్యే గారూ?' అని పాయల్ శంకర్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. సీసీఐకి సావు దప్పు కొడుతున్నా బీజేపీ, కాంగ్రెస్ నేతలు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. చోటే బాయ్ అయిన రాష్ట్ర ప్రభుత్వం సోయా కొనడం లేదని.. బడే బాయ్ అయిన కేంద్ర ప్రభుత్వం కూడా పత్తి కొనుగోళ్లలో రైతులకు అన్యాయం చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం యూరియా కోసం యాప్ పెట్టిందని, కేంద్ర ప్రభుత్వం పత్తి కొనుగోళ్లకు 'కిసాన్ కపాస్' యాప్ తీసుకొచ్చిందని విమర్శించారు. రెండు ప్రభుత్వాల విధానాల వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 'చోటే బాయ్ ఏమో యూరియా యాప్ పెట్టిండు.. బడే బాయ్ ఏమో కిసాన్ కపాస్ యాప్ అని పెట్టిండు. ఇద్దరూ ఒకటే' అని వ్యాఖ్యానించారు. గత మూడేళ్లలో బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యే వల్ల ఆదిలాబాద్ రైతులకు ఏమైనా ప్రయోజనం జరిగిందా? అని ఆలోచించాలని రైతులను కోరారు. 'మంచిగా పాలిచ్చే బర్రెను పక్కకు పెట్టి తన్నే దున్నపోతును తెచ్చుకున్నరు.

వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు పునరుద్ధరణ.. సీసీఐకి మాత్రం తుక్కు ధరా?

ఆదిలాబాద్‌లో సీసీఐని మూసివేసి, తుక్కు కింద అమ్ముతుంటే.. ఆంధ్రప్రదేశ్‌లో వైజాగ్ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. అక్కడి ఎంపీలపై కేంద్ర ప్రభుత్వం ఆధారపడి ఉండటమే ఇందుకు కారణమని వ్యాఖ్యానించారు. 'ఈరోజు గులాబీ కండువా కప్పుకున్న ఎంపీలు పార్లమెంట్‌లో ఉంటే.. మా సీసీఐని ఎట్లా అమ్ముతావ్? మా ఆదిలాబాద్‌కు ఎట్లా అన్యాయం చేస్తావ్? అని గల్లా పట్టి అడగకపోదురా' అని అన్నారు. రాష్ట్రం నుంచి ఎనిమిది మంది కాంగ్రెస్, ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ సీసీఐ విషయంలో ఒక్కరూ గట్టిగా మాట్లాడటం లేదని విమర్శించారు.

సర్వే దెబ్బకు ఓటు హక్కు గల్లంతు!

-మొదటిపేజీ తరువాయి

మాత్రమే జాబితాలో మిగిలింది. ఎన్యూమరేషన్ పత్రాలు తిరిగి సమర్పించే సమయంలో తల్లి మరణించడంతో కుటుంబమంతా సిద్దిపేటకు వెళ్లాల్సి వచ్చింది. తిరిగి వచ్చేసరికి గడువు ముగియడంతో కుటుంబ సభ్యుల ఓట్లు తొలగిపోయాయి. పాత రామంతాపూర్‌కు చెందిన రాజు, ఆయన భార్య సర్వే సమయంలో స్వగ్రామానికి వెళ్లడంతో వారి ఓట్లు కూడా తొలగిపోయాయి. మలక్‌పేటలో ఓ ప్రభుత్వ ఉద్యోగి కుటుంబానికి చెందిన పది ఓట్లు సైతం పత్రాల సమర్పణలో జాప్యం కారణంగా రద్దయ్యాయి.

డిక్లరేషన్‌పై అభ్యంతరాలు

తొలగిపోయిన ఓట్లను తిరిగి పొందేందుకు బాధితులు ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకుంటున్నారు. అయితే దరఖాస్తుతో పాటు 'నేను మొదటిసారి ఓటరుగా నమోదు చేసుకుంటున్నాను' అనే డిక్లరేషన్‌పై సంతకం చేయాలని కోరుతున్నారని బాధితులు చెబుతున్నారు. ఇప్పటికే ఓటరుగా నమోదై ఉండి, సర్వేలో పేరు తొలగిపోయిన తాము మొదటిసారి ఓటరుగా నమోదు అవుతున్నట్లు ఎలా ధ్రువీకరిస్తామని ప్రశ్నిస్తున్నారు. తప్పుడు ప్రకటనపై సంతకం చేయలేమని పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. దీంతో వారి దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయని ఆవేదన చెందుతున్నారు.

70 ఏళ్లుగా ఓటు వేస్తున్నా.. ఇప్పుడు ఇబ్బందులే

"నా వయసు 70 ఏళ్లు. ఎన్టీఆర్ పార్టీ స్థాపించినప్పటి నుంచి ఓటు వేస్తున్నాను. సర్వే సమయంలో నా ఓటు రద్దయింది. తిరిగి ఓటు హక్కు పొందేందుకు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నాను. ఆధార్ కార్డును కూడా సాక్ష్యంగా అంగీకరించడం లేదు. ఇన్నాళ్లూ ఓటు వేసిన నేను ఇంకా బతికే ఉన్నా చనిపోయిన వ్యక్తిగా పరిగణిస్తున్నట్లుంది" అని భోలక్‌పూర్‌కు చెందిన షేక్ మహబూబ్ ఆవేదన వ్యక్తం చేశారు.

కోట్లలో తగ్గిన ఓటర్ల సంఖ్య?

ఎస్ఐఆర్‌కు ముందు హైదరాబాద్ మహానగర ఓటర్ల జాబితాలో 1,14,15,542 మంది ఓటర్లు ఉండగా, ముసాయిదా జాబితాలో ఆ సంఖ్య 71,15,441కు తగ్గినట్లు కథనంలో పేర్కొన్నారు. ఓటర్ల సంఖ్యలో భారీ వ్యత్యాసం కనిపిస్తున్న నేపథ్యంలో తొలగింపులపై సమగ్ర పరిశీలన చేపట్టాలని బాధితులు కోరుతున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు పునరుద్ధరించేలా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో మలుపు!

-మొదటిపేజీ తరువాయి

అక్కడ క్రైమ్ నంబర్ 496/2026తో కొత్త ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు వార్తా కథనాలు వెల్లడించాయి. ఇందులో అదనంగా ఐపీసీ 419, 420, 467, 406 సెక్షన్లతో పాటు సమాచార సాంకేతిక చట్టంలోని 66సి, 66డి సెక్షన్లను చేర్చారు. ఇతరుల గుర్తింపు సమాచారాన్ని దుర్వినియోగం చేయడం, మోసం, ఫోర్జరీ, నమ్మకద్రోహం, కంప్యూటర్ వనరుల ద్వారా వ్యక్తిరూపంలో మోసాలకు సంబంధించిన అంశాలు ఈ సెక్షన్ల పరిధిలోకి వస్తాయి.

ఏ1గా హరీశ్‌రావు.. ఏ2గా రాధాకిషన్‌రావు

కొత్త ఎఫ్ఐఆర్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావును ఏ1గా, హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావును ఏ2గా పేర్కొన్నట్లు సమాచారం. వీరితో పాటు మరికొందరిని కూడా నిందితుల జాబితాలో చేర్చినట్లు వార్తా కథనాలు పేర్కొన్నాయి. కేసు సిద్దిపేటకు బదిలీ కావడంతో ఇకపై అక్కడి పోలీసులు ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై విచారణ చేపట్టనున్నారు.

2023లో ఫోన్లు ట్యాప్ చేశారంటూ ఫిర్యాదు

సిద్దిపేటకు చెందిన గాదగోని చక్రధర్‌గౌడ్ ఈ కేసులో ఫిర్యాదుదారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో తన ఫోన్‌తో పాటు తన భార్య ఫోన్‌ను కూడా అక్రమంగా ట్యాప్ చేశారని ఆయన ఆరోపించారు. తన వ్యక్తిగత సంభాషణలు, సమాచారాన్ని సేకరించారని, వాటి ఆధారంగా తనను రాజకీయంగా ఇబ్బందులకు గురిచేశారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం. ఈ మేరకు 2024 డిసెంబర్ 1న హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీసులను ఆశ్రయించారు. ఆయన ఫిర్యాదు ఆధారంగానే అప్పట్లో కేసు నమోదైంది.

సిద్దిపేటకు బదిలీతో మళ్లీ చర్చ

గతంలో పంజాగుట్టలో నమోదైన ఈ కేసు న్యాయపరమైన పరిణామాలను కూడా ఎదుర్కొంది. హరీశ్‌రావు హైకోర్టును ఆశ్రయించగా, ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించినప్పటికీ, 2026 జనవరిలో సుప్రీంకోర్టు హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేదు. తాజాగా కేసు సిద్దిపేటకు బదిలీ కావడం, కొత్త ఎఫ్ఐఆర్‌లో అదనపు సెక్షన్లు చేర్చడం మరోసారి రాజకీయంగా చర్చనీయాంశమైంది.

దర్యాప్తుపైనే అందరి దృష్టి

కొత్త ఎఫ్ఐఆర్ నేపథ్యంలో సిద్దిపేట పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు? ఫిర్యాదులో పేర్కొన్న ఆరోపణలకు సంబంధించి ఎలాంటి ఆధారాలు సేకరిస్తారు? నిందితులుగా పేర్కొన్నవారిని విచారణకు పిలుస్తారా? అన్న అంశాలపై ఆసక్తి నెలకొంది. అయితే ఎఫ్ఐఆర్ నమోదు కావడం మాత్రమే నేరం నిరూపితమైనట్లు కాదు. ఫిర్యాదులోని ఆరోపణలు, పోలీసుల దర్యాప్తు, తదుపరి న్యాయస్థానాల నిర్ణయాల ఆధారంగానే కేసు పరిణామాలు తేలనున్నాయి.

పల్లెల్లోనూ ప్లాట్ల దందా!

కాగజ్‌నగర్: ఒకప్పుడు పట్టణాలకే పరిమితమైన రియల్ ఎస్టేట్ వ్యాపారం ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలకూ విస్తరిస్తోంది. పట్టణాల విస్తరణ, పెరుగుతున్న జనాభా, నివాస స్థలాల అవసరాలను ఆసరాగా చేసుకుని పట్టణాలకు సమీపంలోని గ్రామాల్లో వ్యవసాయ భూములను ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నారు. ప్రభుత్వ అనుమతులు, లేఅవుట్ నిబంధనలు పాటించకుండానే కొందరు స్థిరాస్తి వ్యాపారులు దందా కొనసాగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తక్కువ ధరకు స్థలాలు వస్తున్నాయనే ఆశతో కొనుగోలు చేస్తున్న సామాన్యులు భవిష్యత్తులో యాజమాన్య హక్కులు, నిర్మాణ అనుమతుల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉంది.

సాగు భూముల్లో ప్లాట్ల ఏర్పాటు

కాగజ్‌నగర్ మండలంలోని వల్లకొండ పంచాయతీ పరిధి నామానగర్ సమీపంలో వ్యవసాయ భూమిని మూడేళ్ల కిందట కౌటాల మండలానికి చెందిన ఓ నాయకుడు కొనుగోలు చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. ఇటీవల ఆ భూమిని ప్లాట్లుగా విభజించి సిమెంట్ పోల్స్‌తో హద్దులు ఏర్పాటు చేశారు. కొందరు కొనుగోలుదారులు అక్కడ ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన ఇటుకలను కూడా తెచ్చుకున్నట్లు సమాచారం. కాగజ్‌నగర్-పెంచికల్‌పేట్ ప్రధాన రహదారికి ఆనుకుని ఉండటంతో ఈ ప్రాంతంలో స్థలాలకు డిమాండ్ పెరిగింది. గుంటకు సుమారు రూ.2 లక్షల వరకు ధర పలుకుతున్నట్లు స్థానికంగా చెబుతున్నారు. అయితే వ్యవసాయ భూమిని ప్లాట్లుగా మార్చేందుకు అవసరమైన అనుమతులు తీసుకున్నారా? లేదా? అన్నది అధికారులు పరిశీలించాల్సి ఉంది.

నిషేధిత భూములపైనా క్రయవిక్రయాలు

కాగజ్‌నగర్ మండలంలోని ఉమ్మడి నజ్రుల్‌నగర్ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో బెంగాలీ కుటుంబాలకు పునరావాసం కింద ప్రభుత్వం వ్యవసాయ భూములను కేటాయించింది. ఈ భూములపై ఉన్న ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్రయవిక్రయాలకు పరిమితులు ఉన్నట్లు సమాచారం. అయినప్పటికీ కొందరు తక్కువ ధరకు భూములను కొనుగోలు చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ భూములకు పట్టా బదిలీ కాదనే విషయం తెలిసినా, ఇళ్ల నిర్మాణానికి ఇబ్బంది ఉండదనే భావనతో కొందరు కొనుగోలు చేస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇలాంటి లావాదేవీలు భవిష్యత్తులో చట్టపరమైన సమస్యలకు దారితీసే అవకాశం ఉంది.

నిబంధనలు పాటించాల్సిందే

వ్యవసాయ భూమిని వ్యవసాయేతర అవసరాలకు వినియోగించాలంటే సంబంధిత ప్రభుత్వ అనుమతులు పొందాలి. భూమి స్వభావాన్ని మార్చేందుకు నిబంధనల ప్రకారం నాలా రుసుము చెల్లించాల్సి ఉంటుంది. లేఅవుట్ ఏర్పాటు చేయాలంటే సంబంధిత ప్రణాళికా సంస్థ లేదా స్థానిక సంస్థ నుంచి అనుమతులు తీసుకోవాలి. అవసరమైన నిరభ్యంతర పత్రాలు, ఇతర ధ్రువీకరణలు పొందాలి. ఇవేవీ లేకుండా ప్లాట్లుగా విభజించి విక్రయిస్తే కొనుగోలుదారులకు భవిష్యత్తులో నిర్మాణ అనుమతులు, రిజిస్ట్రేషన్, యాజమాన్య హక్కుల విషయంలో ఇబ్బందులు తలెత్తవచ్చు.

కిష్టారం గ్రామ పంచాయతీలో గ్రాడ్యుయేట్ మీజ ఓటరు నమోదు పరిశీలన కార్యక్రమం




సి కె న్యూస్ ప్రతినిధి ఇల్లందు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం, కిష్టారం గ్రామ పంచాయతీ నందు సర్పంచ్ కొరస రామకృష్ణ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ మీజ ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నేడు ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్కినేని శ్యామ్ స్వయంగా పరిశీలించి, ఓటరు నమోదు ప్రక్రియపై నాయకులు,కార్యకర్తలకు పలు సూచనలు చేస్తూ విలువైన సందేశాన్ని అందించారు.
ఈ సందర్భంగా అర్హులైన ప్రతి పట్టభద్రుడు గ్రాడ్యుయేట్ మీజ ఓటరుగా నమోదు చేసుకునేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

రోడ్డు ప్రమాద బాధితుల ప్రాణాలు కాపాడటమేవీ-=ూానూాు పథకం లక్ష్యం

। గోల్డెన్ అవర్‌లో సత్వర వైద్యం అందించాలి -- మండల ప్రత్యేక అధికారి ఎం.డి. సిరాజుద్దీన్ అహ్మద్

సీకే న్యూస్ ప్రతినిధి వనపర్తి జిల్లా:రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో వైద్య సహాయం అందించి విలువైన ప్రాణాలను కాపాడటమే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న్రవీ-=ూానూాు పథకం ప్రధాన లక్ష్యమని మండల ప్రత్యేక అధికారి ఎం.డి. సిరాజుద్దీన్ అహ్మద్ తెలిపారు.



ప్రమాదం జరిగిన మొదటి గంటను గోల్డెన్ అవర్‌గా పరిగణిస్తారని, ఈ సమయంలో బాధితులకు తక్షణ వైద్యం అందిస్తే ప్రాణాలను కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు.
ఈ పథకం ద్వారా రోడ్డు ప్రమాద బాధితులకు ఒక్కొక్కరికి గరిష్ఠంగా రూ. 1.50 లక్షల వరకు ఏడు రోజులపాటు నగదు రహిత వైద్య చికిత్స అందించే అవకాశం ఉందన్నారు. అత్యవసర సహాయం కోసం 112 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.
ప్రమాద బాధితులను ఆసుపత్రికి చేర్చే వారికి రహ్-వీర్ (గుడ్ సమారిటన్) పథకం ద్వారా చట్టపరమైన రక్షణతో పాటు అర్హులకు రూ. 25 వేల ప్రోత్సాహకం, ప్రశంసా పత్రం అందించే నిబంధన ఉందని వివరించారు.
ప్రమాదాలు జరిగినప్పుడు వీడియోలు తీస్తూ ప్రేక్షకులుగా ఉండకుండా బాధితులకు సహాయం చేసేందుకు ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ముందుకు రావాలని కోరారు. ్రవీ-=ూానూాు పథకంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని మండల అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులకు సూచించారు.

విద్యానగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి నిరంజన్ రెడ్డి చొరవ

మంచినీటి సరఫరా, సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి అధికారులకు సూచనలు



సీకే న్యూస్ ప్రతినిధి వనపర్తి జిల్లా:వనపర్తి పట్టణంలోని 9వ వార్డు విద్యానగర్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చొరవ చూపారు. కాలనీ వాసుల ఆహ్వానం మేరకు ఆయన స్వయంగా పర్యటించి మంచినీటి సరఫరా, మురుగు కాలువలు, పారిశుధ్య సమస్యలను పరిశీలించారు.
ఈ సందర్భంగా పబ్లిక్ హెల్త్ ఈఈ విజయ్ భాస్కర్‌తో ఫోన్‌లో మాట్లాడి మిషన్ భగీరథ ద్వారా కాలనీకి తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే మున్సిపల్ అధికారులతో మాట్లాడి సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. గతంలో కాలనీలో రోడ్డు సమస్య పరిష్కారానికి కృషి చేసిన నిరంజన్ రెడ్డికి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు.
అనంతరం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, భేదాడి అనిత కుమార్, మాజీ మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాసులు, కాలనీ పెద్దలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అదిలాబాద్ లో జరిగే. రైతు.గర్జన సభకు హైదరాబాద్ నుంచి వస్తున్న బి.ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



నెరడిగొండ టోల్ గెట్ వద్ద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారికి ఘన స్వాగతం పలికింది బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారి గులాబీ దండులి

పారిశుధ్య కార్మికురాలి మరణం బాధాకరం,

సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ ఆర్థిక సాయం,



నవంబర్ 01 (సీ కే న్యూస్) చేగుంట:చేగుంట పట్టణం, గ్రామ పంచాయతీలో సుమారు 25 నుంచి 30 సంవత్సరాలుగా సఫాయి కార్మికురాలిగా సేవలందించిన, సిరిగోజి పోచమ్మ శనివారం మృతి చెందారు, వారి అంత్యక్రియల నిమిత్తం ఆదివారం చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, ఆర్థిక సహాయం అందించారు, అనంతరం మృతురాలి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సర్పంచ్, స్రవంతి సతీష్, ఉప సర్పంచ్ రఫీ, పాలకవర్గ ప్రతినిధులు, సర్పంచ్ మాట్లాడుతూ.. దశాబ్దాల పాటు చేగుంట పట్టణంలో పరిశుభ్రత కోసం పోచమ్మ అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు; పంచాయతీలో విధులు నిర్వర్తించే సిబ్బందికి, కార్మికులకు ఎలాంటి ఆపద వచ్చినా పాలకవర్గం ఎల్లప్పుడూ ముందుండి అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు; పోచమ్మ మరణం పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ధైర్యం తెలిపారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, ఉపసర్పంచ్ రఫీ, చేగుంట మహంకాళి ఆలయ కమిటీ చైర్మన్ సంద్రుగు సతీష్, వార్డు సభ్యులు తలారి నాగరాణి లింగం, కట్ట శివలక్ష్మి శ్రీనివాస్, షేక్ ఆరిఫ్, మాదాసు సరస్వతి, శశి, ఆకుల సుఖేందర్, పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఫైనాన్సులో ఉన్న ట్రాక్టర్లను లీజు పేరుతో రైతులను మోసం చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టురట్టు



। ప్రధాన నిందితుడితో పాటు 4 గురు స్థానిక ఏజెంట్ల అరెస్ట్
। మహారాష్ట్రకు అక్రమంగా తరలించిన రూ 40 లక్షల విలువచేసే 6 ట్రాక్టర్ల స్వాధీనం
। నిందితులపై ఇంద్రవెల్లి, ఉట్నూర్, తాంసి, బేల పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు.
। రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ట్రాక్టర్లను తరలిస్తున్న ముఠా
। జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్

సికె.న్యూస్. ప్రతినిధి..ఆదిలాబాద్ :ఫైనాన్స్ వాయిదాలు చెల్లించలేని రైతులను లక్ష్యంగా చేసుకుని, లీజు పేరుతో నమ్మించి ట్రాక్టర్లను మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను ఆదిలాబాద్ జిల్లా పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఆరు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని, ప్రధాన నిందితుడితో పాటు 4 గురు స్థానిక ఏజెంట్లను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు.వివరాలలో మహారాష్ట్రలోని అమరావతి జిల్లాకు చెందిన యోగేష్ పాటిల్, సోహెల్ రెహన్, ఆసిఫ్ అనే ముగ్గురు వ్యక్తులు, మరో ఇద్దరు పీతాంబర్, అంబరావు లతో కలిసి ముఠాగా ఏర్పడి ఆదిలాబాద్ జిల్లాలోని ఫైనాన్స్ ట్రాక్టర్ యజమానులను లక్ష్యంగా చేసుకున్నారు. ట్రాక్టర్లపై ఉన్న ఫైనాన్స్ బకాయిలను తామే చెల్లిస్తామని నమ్మించి, లీజు ప్రాతిపదికన ట్రాక్టర్లను తీసుకుని మహారాష్ట్రకు తరలించారు.ఈ విధంగా ఇంద్రవెల్లి మండలంలో 4, బేలా మండలంలో 3, ఉట్నూర్ మండలంలో 1, తాంసి మండలంలో 1 ట్రాక్టర్ చొప్పున మొత్తం 9 ట్రాక్టర్లను తరలించినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది.
ఈ ముఠాకు స్థానికంగా కొందరు వ్యక్తులు సహకరిస్తూ రైతులను నమ్మించి ట్రాక్టర్లను అప్పగించేలా చేశారు. ఇందుకు గాను ఒక్కో ట్రాక్టర్‌కు రూ.10,000 చొప్పున కమిషన్ తీసుకున్నట్లు గుర్తించారు.విశ్వసనీయ సమాచారంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ మార్గదర్శకత్వంలో రెండు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. ఒక బృందం మహారాష్ట్రలోని అమరావతికి వెళ్లి 5 ట్రాక్టర్లను, మరో బృందం చిక్లీ ప్రాంతంలో ఒక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుంది. మొత్తం 6 ట్రాక్టర్లను రికవరీ చేసి, ఈ మోసానికి పాల్పడిన ప్రధాన నిందితుడు యోగేష్ పాటిల్‌తో పాటు స్థానికంగా సహకరించిన నలుగురిని అరెస్ట్ చేశారు.

అరెస్ట్ అయిన నిందితులు:
1. యోగేష్ పాటిల్ -- అమరావతి, మహారాష్ట్ర
2. కుమ్మరి శ్యామ్ రావు -- ఇంద్రవెల్లి.
3. వాగుమారి కేశవ్ -- ఇంద్రవెల్లి.
4. పీతాంబర్ , గట్టేపల్లి ఇంద్రవెల్లి మండలం.
5. అంబరావ్, నర్సాపూర్ ఉట్నూరు మండలం.

స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లు:
- జాన్ డీర్ -- 2
- స్వరాజ్ -- 2
- మహీంద్రా -- 1
- పవర్ ట్రాక్ -- 1

ఫైనాన్స్ వాయిదాలు చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్న ట్రాక్టర్ యజమానులు లీజు పేరుతో వచ్చే గుర్తుతెలియని వ్యక్తులను నమ్మి తమ వాహనాలను అప్పగించవద్దని ఎస్పీ సూచించారు. ఫైనాన్స్ బకాయిలు చెల్లిస్తామని చెప్పే వ్యక్తుల వివరాలను పూర్తిగా పరిశీలించాలని, ఇలాంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా మోసాలపై వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. జిల్లాలో అమాయక రైతులను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇంకా బాధితులు ఉంటే నిర్భయంగా జిల్లా పోలీసులను సంప్రదించవచ్చని వారికి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పి రుత్వీక్ సాయి కొట్టే ఐపీఎస్, ఉట్నూర్ సీఐ ఎం ప్రసాద్,ఇంద్రవెల్లి ఎస్ఐ ఈ సాయన్న సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బజార్హత్నూరులో కొమరం భీం విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి జి నగేష్ గారు.



సికె.న్యూస్. బజారత్నూర్ రోజు బజార్హత్నూర్ మండల కేంద్రంలో గిరిజనుల ఆరాధ్య దైవం జల్ జంగల్ జమీన్ నినాదంతో గిరిజనుల్లో చైతన్యం తెచ్చిన కొమరం భీమ్ నూతన విగ్రహాన్ని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గౌరవ శ్రీ జి నగేష్ గారు ఆవిష్కరించారు. గిరిజనులు సాంప్రదాయ నృత్యాలతో ఆటపాటలతో ఆడుతూ పాడుతూ ఎంపీ గారిని ఆహ్వానం పలికి విగ్రహావిష్కరణ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ గారు మాట్లాడుతూ కుమరం భీం స్ఫూర్తితో అందరూ కలసి కట్టుగా ముందుకు వెళదామని అన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటిపల్లి గంగాధర్ రావు, మాజీ రైల్వే బోర్డు మెంబర్ గుండ్ల వెంకట రమణ, ఇచ్చోడ సర్పంచ్ జలై జాకు, నాయకులు అల్కా గణేష్, పాక్స్ చైర్మెన్ వెంకన్న, మాజీ జడ్పీటీసీ కొత్త శంకర్, నానం రమణ తో పాటు మండల ఆదివాసి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.లి

కన్నుల పండుగగా కోట వెంకటకృష్ణ మేనకోడలు, డాక్టర్ శ్వేతాంజలి-డాక్టర్ కృష్ణ సాయి నిశ్చయ తాంబూలాల వేడుక

వేడుకకు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం

మధిరనవంబర్ 01(సికె న్యూస్) మధిర మండల పరిధిలోని దెందుకూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ – విజయశాంతి దంపతుల మేనకోడలు,గోరిజాల సాంబశివరావు పద్మజ దంపతుల కుమార్తె డాక్టర్ శ్వేతాంజలి,డాక్టర్ కృష్ణసాయిల నిశ్చయ తాంబూలాల వేడుక ఆదివారం దెందుకూరు శ్రీరస్తు ఫంక్షన్ హాల్‌లో కన్నుల పండువగా, ఘనంగా జరిగింది. ఈ వేడుకకు మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం హాజరై,కాబోయే నూతన వధూవరులు డాక్టర్ శ్వేతాంజలి,డాక్టర్ కృష్ణసాయిలను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, కాంగ్రెస్ నాయకులు సూర్యదేవర కోటేశ్వరరావు, బొమ్మ కంటి హరిబాబు, ఐతం ప్రసాద్, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఢిల్లీ రామ్ లీలా మైదానం భారీ ర్యాలీకి పాదయాత్రగా ఆదిలాబాద్ కాంగ్రెస్ శ్రేణులు



సికె.న్యూస్. ప్రతినిధి ఆదిలాబాద్: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో నిర్వహిస్తున్న భారీ ర్యాలీలో పాల్గొనేందుకు ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా తరలివెళ్లారు. న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్ నుంచి రామ్ లీలా మైదానం వరకు పాదయాత్రగా బయలుదేరారు.ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు లిడా. నరేష్ జాదవ్ ఆధ్వర్యంలో మాజీ డీసీసీ అధ్యక్షులు లిసాజీద్ ఖాన్ మార్కెట్ కమిటీ చైర్మన్ లిబోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన పలువురు ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న ఈ భారీ ర్యాలీలో పాల్గొనేందుకు ఆదిలాబాద్ జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఢిల్లీకి చేరుకున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ జెండాలతో ఉత్సాహంగా పాదయాత్రగా ముందుకు సాగుతూ ర్యాలీలో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు.కాంగ్రెస్ పార్టీ ఐక్యతను, నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషిని చాటిచెప్పేలా ఆదిలాబాద్ కాంగ్రెస్ శ్రేణులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

క్రీడా మైదానాల్లో విద్యార్థుల ప్రతిభకు పరీక్ష!

। చింతకాని మండలస్థాయి క్రీడా పోటీలకు రంగం సిద్ధం
। బాలికలకు కొదుమూరులో.. బాలురకు లచ్చగూడెంలో పోటీలు

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని: విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసి, జిల్లా స్థాయి పోటీలకు ప్రతిభావంతులను ఎంపిక చేయడమే లక్ష్యంగా చింతకాని మండలస్థాయి పాఠశాలల క్రీడా పోటీలు 2026--27 నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.మండల విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో, మండల ఎస్‌జీఎఫ్ కార్యదర్శి సమన్వయంతో ఈ పోటీలు జరగనున్నాయి.బాలికల విభాగంలో నవంబర్ 2వ తేదీన కొదుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, బాలుర విభాగంలో నవంబర్ 3వ తేదీన లచ్చగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 9 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయి. కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ క్రీడాంశాల్లో విద్యార్థులు పోటీపడనున్నారు.మండలంలోని అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొననున్నారు.విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, సమిష్టి భావన, ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంపొందించడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ విద్యార్థుల జట్లను ముందుగానే సిద్ధం చేసి, నిర్ణీత సమయానికి పోటీ ప్రాంగణాలకు తీసుకురావాలని కోరారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చింతకాని ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంఈఓ రామారావు, ఎస్ఐ, వైద్యాధికారి, కొదుమూరు, లచ్చగూడెం గ్రామాల సర్పంచులు, డిసిఇబి కార్యదర్శి కనపర్తి వెంకటేశ్వరరావు తదితరులు హాజరుకానున్నారు.ఇట్లు.. మండలస్థాయి క్రీడా నిర్వహణ కమిటీ, చింతకాని.

నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలి -- చిరంజీవి



నవంబర్ (01) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.పేద, మధ్యతరగతి ప్రజలపై నిత్యావసర వస్తువుల ధరల భారం రోజురోజుకూ పెరుగుతోందని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ చిరంజీవి అన్నారు.రైస్ డిపోల ద్వారా పేదలకు అందాల్సిన బియ్యం పంపిణీలో అక్రమాలు జరుగుతున్నాయని, కొన్ని చోట్ల రైస్ డిపోలను బ్లాక్ మార్కెట్‌కు కేంద్రాలుగా మారుస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. గతంలో రూ. 1,500 నుంచి రూ. 2,500 వరకు ధరలు పెంచి విక్రయిస్తున్నారనే ఫిర్యాదులపై సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే పప్పులు, ఉప్పు, మంచి నూనె, వంట సరుకులు సహా ఇతర నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని కోరారు. పేద ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, రైస్ డిపోలపై నిరంతర తనిఖీలు నిర్వహించాలని అధికారులను డిమాండ్ చేశారు.

ప్రజలకు అందుబాటు ధరల్లో నిత్యావసర వస్తువులు అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని చిరంజీవి కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ రాయల్ గణేష్ తదితరులు పాల్గొన్నారు

మంత్రి సొంత మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోవడం బాధాకరం

- చిన్నంబావి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎండి హస్నోదిన్



సీకే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి :చిన్నంబావి మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించి, పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులను గుర్తించి ఎకరాకు రూ. 20 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని చిన్నంబావి మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఎండి హస్నోదిన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంత్రి సొంత మండలమైన చిన్నంబావిని సైతం కరువు మండలాల జాబితాలో చేర్చకపోవడం రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. పంటలు చేతికందక రైతులు తీవ్ర ఆవేదనలో ఉంటే, ప్రభుత్వం కరువు పరిస్థితులను గుర్తించి సహాయక చర్యలు చేపట్టకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. మండలంలోని రైతులు పంటలు ఎండిపోయి తీవ్ర నష్టాల్లో కూరుకుపోతుంటే, మంత్రి తన సొంత నియోజకవర్గ రైతుల సమస్యలను పట్టించుకోవాలని, చిన్నంబావి మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించి ప్రతి రైతుకు ప్రతి ఎకరాకు పరిహారం అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి రైతుల కన్నీళ్లు కనిపించడం లేదా వారి కష్టాలు పట్టించుకునే బాధ్యత లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే చిన్నంబావి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు రైతులకు 24 గంటల కరెంటు ఇచ్చి సాగునీరు కూడా తక్షణమే పంట పొలాలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముందస్తు చర్యగా ప్రభుత్వం రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా 24 గంటల కరెంటు ఇస్తూ సాగునీరు అందుబాటులోకి తెచ్చి ఉంటే నేడు రైతులు ఇంత పెద్ద మొత్తం నష్టపోయి ఉండేది కాదు అని సందర్భంగా అన్నారు. ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక లేకుండా సాగునీరుకు కరెంటు కు సక్రమంగా అందుబాటులోకి తీసుకురాలేక రైతులను నానా ఇబ్బందులు గురి చేస్తున్నారని రైతులకు ఈ కష్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చింది అని చిన్నంబావి మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎండి హస్నోదిన్ తీవ్రస్థాయిలో విమర్శించారు.

ఢిల్లీ తెలంగాణ భవన్‌లో 'దేశ్ బచావో -- ఓటు బచావో' కార్యక్రమంలో పాల్గొన్న భువనగిరి కాంగ్రెస్ నాయకులు

సి.కె. న్యూస్ -- వలిగొండ మండల ప్రతినిధి బాలరాజు । సెప్టెంబర్ 1:ఢిల్లీ తెలంగాణ భవన్‌లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి (బాస్) ఆధ్వర్యంలో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు 'దేశ్ బచావో -- ఓటు బచావో' కార్యక్రమంలో పాల్గొన్నారు.రాహుల్ గాంధీ పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో కలిసి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.వలిగొండ పీఏసీఎస్ డైరెక్టర్ మహిపాల్ సైతం కార్యక్రమంలో పాల్గొన్నారు.నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



చిన్నంబావి మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలి

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేతపాగ సుధాకర్

సీకే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి చిన్నంబావి మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించి, పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులను గుర్తించి ఎకరాకు రూ.20 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని చిన్నంబావి మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేతపాగ సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిన్నంబావి మండలాన్ని సైతం కరువు మండలాల జాబితాలో చేర్చకపోవడం రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. పంటలు చేతికందక రైతులు తీవ్ర ఆవేదనలో ఉంటే, ప్రభుత్వం కరువు పరిస్థితులను గుర్తించి సహాయక చర్యలు చేపట్టకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. మండలంలోని రైతులు పంటలు ఎండిపోయి తీవ్ర నష్టాల్లో కూరుకుపోతుంటే, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోవాలని, చిన్నంబావి మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించి ప్రతి రైతుకు ప్రతి ఎకరాకు పరిహారం అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి రైతుల కన్నీళ్లు కనిపించడం లేదా వారి కష్టాలు పట్టించుకునే బాధ్యత లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే చిన్నంబావి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు రైతులకు 24 గంటల కరెంటు ఇచ్చి సాగునీరు కూడా తక్షణమే పంట పొలాలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముందస్తు చర్యగా ప్రభుత్వం రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా 24 గంటల కరెంటు ఇస్తూ



సాగునీరు అందుబాటులోకి తెచ్చి ఉంటే నేడు రైతులు ఇంత పెద్ద మొత్తం నష్టపోయి ఉండేది కాదు అని సందర్భంగా అన్నారు. ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక లేకుండా సాగునీరుకు కరెంటు కు సక్రమంగా అందుబాటులోకి తీసుకురాలేక రైతులను నానా ఇబ్బందులు గురి చేస్తున్నారని రైతులకు ఈ కష్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చింది అని చిన్నంబావి మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేతపాగ సుధాకర్ ఈ ప్రభుత్వాన్ని తీవ్రస్థాయిలో విమర్శించారు.

అనగాని సూరమ్మ చిత్రపటానికి వివిధ పార్టీల నాయకుల నివాళులు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం నాగులవంచ గ్రామానికి చెందిన అనగాని సూరమ్మ చిత్రపటానికి వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సూరమ్మ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, సామినేని అప్పారావు,వంకాయలపాటి సత్యనారాయణ, తన్నీరు పాపయ్య, తోటకూరి వెంకట నరసయ్య,తాత శీను, అనగాని కృష్ణ, బయ్యరు రామ్మూర్తి, అనగాని వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

కోటి ఆదినారాయణ కి మాజీ ఎంపీ నామ, లింగాల ఘన నివాళి

దీ=ా యువ నాయకులు తాళ్లూరి హరీష్ బాబు కుటుంబ సభ్యులకు పరామర్శ

మధిర నవంబర్ 10(సికె న్యూస్)బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు తాళ్లూరి హరీష్ బాబు తాతయ్య కోటి ఆదినారాయణ ఇటీవల మరణించిన విషయం తెలిసిందే కాగా ఆదివారం నాడు ఉదయం మధిర పట్టణం లోని టీచర్స్ కాలనీ నందు వారి నివాసానికి ఖమ్మం మాజీ ఎంపీ, బీ.ఆర్.యస్ మాజీ లోక్ సభాపక్ష నేత నామ నాగేశ్వరరావు లింగాల కమల్ రాజు వెళ్లి అక్కడ ఏర్పాటు చేసిన ఆదినారాయణ చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి పరామర్శించారు. ఈ కార్యక్రమం లో కుటుంబ సభ్యులు కోటి మధుసూదన్ రావు తాళ్లూరి మల్లేశ్వరరావు పార్టీ నాయకులు రావూరి శ్రీనివాసరావు మహదేవాపురం గ్రామ సర్పంచ్ వాసిరెడ్డి నాగేశ్వరరావు కోటారి రాఘవరావు గొడ్డేటి మాధవరావు , వాకాదని కోటి రాయిడి భద్రయ్య తదితరులు



పాల్గొన్నారు.

దెందుకూర్ఝూజూ చైర్మన్ కోటా వెంకటకృష్ణ మేనకోడలు శ్వేతాంజలి,కృష్ణ సాయిల వివాహ నిశ్చయ తాంబూల వేడుకలు లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు.



మధిర నవంబర్ 01(సికె న్యూస్) మధిర మండల మాజీ అధ్యక్షుడుసూరంశెట్టి కిషోర్ మాజీ జడ్పీటీసీ సూరంశెట్టి నాగభూషణం , మండల కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ , బొమ్మకంటి హరిబాబు , కరివేద రాంబాబు మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సాలిక సురేష్ ,భరత్ విద్యాసంస్థల అధినేత శీలం విద్యాలత వెంకటరెడ్డి ,చిలుకూరు గ్రామ సర్పంచ్ కుక్కమల్ల సునీల్ , మండల పార్టీ నాయకులు నరేడ్ల వెంకటరెడ్డి ,రావిరాలసత్యనారాయణ చాపలమడుగు జీవరత్నం , పుట్టా పుల్లారావు నన్నెబోయిన గంగరాజు మట్టూరి దుర్గ , పరిమి బెంజిమెన్ తదితరులు పాల్గొని వధూవరుల వైవాహిక జీవితం నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు

చిన్నంబావి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోవడం బాధాకరం

పీయూ విద్యార్థి నాయకుడు చక్కెర పవన్ కుమార్

సీకే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి

:చిన్నంబావి మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించి, పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులను గుర్తించి ఎకరాకు రూ. 20 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని పాలమూరు యూనివర్సిటీ భారత రాష్ట్ర సమితి సీనియర్ విద్యార్థి నాయకులు చక్కెర పవన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంత్రి సొంత మండలమైన చిన్నంబావిని సైతం కరువు మండలాల జాబితాలో చేర్చకపోవడం రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. పంటలు చేతికందక రైతులు తీవ్ర ఆవేదనలో ఉంటే,



ప్రభుత్వం కరువు పరిస్థితులను గుర్తించి సహాయక చర్యలు చేపట్టకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. మండలంలోని రైతులు పంటలు ఎండిపోయి తీవ్ర నష్టాల్లో కూరుకుపోతుంటే, మంత్రి తన నియోజకవర్గ రైతుల సమస్యలను పట్టించుకోవాలని, చిన్నంబావి మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించి ప్రతి రైతుకు ప్రతి ఎకరాకు పరిహారం అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి రైతుల కన్నీళ్లు కనిపించడం లేదా వారి కష్టాలు పట్టించుకునే బాధ్యత లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే చిన్నంబావి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు రైతులకు 24 గంటల కరెంటు ఇచ్చి సాగునీరు కూడా తక్షణమే పంట పొలాలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముందస్తు చర్యగా ప్రభుత్వం రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా 24 గంటల కరెంటు ఇస్తూ సాగునీరు అందుబాటులోకి తెచ్చి ఉంటే ఈరోజు రైతులు ఇంత పెద్ద మొత్తం నష్టపోయి ఉండేది కాదు అని సందర్భంగా అన్నారు. ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక లేకుండా సాగునీరుకు కరెంటు కు సక్రమంగా అందుబాటులోకి తీసుకురాలేక రైతులను నానా ఇబ్బందులు గురి చేస్తున్నారని రైతులకు ఈ కష్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చింది అని పియు చక్కెర పవన్ కుమార్ తీవ్రస్థాయిలో విమర్శించారు.

మనసున్న మహారాజుఅయంగల సిద్ధమ్మ సత్యనారాయణ,

- తన సొంత గ్రామానికి అండగా నిలుస్తున్న,
- పేదరికాన్ని జేయించి ఉన్నంత స్థాయికి సత్యనారాయణ,
- మంచి మనసున్న మహారాజు,
- పేదరికం గురించి తెలిసిన వ్యక్తి పేదరికం జేయించి పేదరిక కుటుంబాలకు అండగా నిలుస్తున్న సత్యమన్న

(సీ కే న్యూస్) చెగుంట: ఆయంగల సిద్ధమ్మ సత్యనారాయణ జీవిత చరితం,



చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో పుట్టి, అదే ఊరి ప్రభుత్వ బడిలో చదువుకున్న వ్యక్తి ఆయంగల సత్యనారాయణ,చిన్నప్పుడు పేదరికాన్ని, ఆకలి బాధను దగ్గరగా చూసిన మనిషి. కాళ్లకు చెప్పులు లేకుండా బడికి వెళ్లిన రోజులను ఇప్పటికీ మర్చిపోలేదు.కష్టపడి పైకి వచ్చి, ఈ రోజు హైదరాబాద్ లో పెద్ద కాంట్రాక్టర్ గా ఎదిగారు. అక్కడ ఎంత ఎత్తుకు ఎదిగినా, తన సొంత గ్రామాన్ని, తాను చదివిన బడిని మాత్రం మర్చిపోలేదు."నా సొంత గ్రామానికి ఏదో చేయాలి" అనే తపనే ఆయనను మళ్లీ ఊరికి రప్పించింది.అందుకే సొంత ఖర్చుతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు పంపిణీ చేశారు. పిల్లలకు కడుపు నిండా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

డబ్బు సంపాదించడం గొప్ప కాదు, సంపాదించిన దాంట్లో నాలుగు రూపాయలు సొంత ఊరికి పెట్టడమే నిజమైన గొప్పతనం అని నిరూపించారు.సొంత ఊరిపై ఇంత ప్రేమ, ఇంత మంచి మనసు ఉన్న సత్యనారాయణ సేవలు మరువలేనివి. ఇలాంటి వ్యక్తులు ఉన్నందుకే గ్రామాలకు ఇంకా మానవత్వం మిగిలి ఉంది. వారు ఎల్లప్పుడూ కుటుంబంతో సంతోషంగా ఆయురారోగ్యంగా ఉంటూ మరెన్నో సేవలు చేయాలని చందాయ పేట గ్రామ ప్రజల తరఫున గ్రామ సర్పంచ్ తాలూకా మహేశ్వరి కోరారు,

నేడు తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ పార్టీ మండల సమితి

- ఆధ్వర్యంలో జరిగే ధర్నాను జయప్రదం చేయండి
- సిపిఐ పార్టీ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని: మండలంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని చింతకాని మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలని సీపీఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ రేపు అనగా సోమవారం ఉదయం 10:30 గంటలకు చింతకాని తహశీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని,వృద్ధాప్య పింఛను రూ.4 వేల వికలాంగులకు రూ. 6 వేలకు పెంచాలని,200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని అర్హులైన కుటుంబాలన్నింటికీ వర్తింపజేయాలని కోరారు.గతంలో మంజూరైన 155 దళిత కుటుంబాలకు దళితబంధు నిధులు విడుదల చేయాలని, రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ అమలు చేయాలని,మహిళలకు మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ. 2,500 అందించాలని డిమాండ్ చేశారు.విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని,పేదలకు తొమ్మిది రకాల నిత్యావసర సరుకులతో పాటు ఒక్కొక్కరికి 12 కిలోల రేషన్ బియ్యం పంపిణీ చేయాలని, వెంకటాయపాలెం నుంచి కొదుమూరు వరకు మంజూరైన 100 అడుగుల రహదారిని 50 అడుగులకు తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ఈ ధర్నాలో రైతులు, వ్యవసాయ కార్మికులు,మహిళలు, విద్యార్థులు,పార్టీ సభ్యులు సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాములి



ఓటు చోరీపై ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ సమరభేరి మోగించింది

ఓటు చోరీపై రామ్ లీలా మైదానంలో పోరాటం చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 01 : ఢిల్లీ ఓటు చోరీ అంశంపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో నిర్వహిస్తున్న పోరాటంలో పాల్గొనేందుకు షాద్నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బృందంతో కలిసి ఢిల్లీకి చేరుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైందని ఓటుచేరి ఆరోపణలపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రామ్ లీలా మైదానంలో జరిగే పోరాటంలో పాల్గొంటున్నామని తెలిపారు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు ఢిల్లీ చేరుకున్న కాంగ్రెస్ పార్టీ బృందం అదేవిధంగా షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

మధిరలో జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు అధ్యక్షతన బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం.. పార్టీ శ్రేణులకు మాజీ ఎంపీ నామ దిశానిర్దేశం



మధిర నవంబర్ 01(సికె న్యూస్)మధిర బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదును వేగవంతం చేయాలి.. నాయకులకు నామ సూచన

కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది: మాజీ ఎంపీ నామగ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యం: మాజీ ఎంపీ నామ కేసీఆర్ పదేళ్ల పాలనలో పల్లెలు, పట్టణాల అభివృద్ధి.

మధిర బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ అధ్యక్షతన ఆదివారం మధిర రూరల్, మున్సిపాలిటీ, ఎర్రుపాలెం మండలాల పార్టీ ముఖ్య నాయకులు, గ్రాడ్యుయేట్ ఎన్నికల ఇన్‌చార్జిలతో విస్తృత స్థాయి సమావేశనిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పార్టీ శ్రేణులకు భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నవంబర్ 6వ తేదీలోపు పూర్తిస్థాయిలో పూర్తి చేసి విజయవంతం చేయాలని నామా సూచించారు. పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చే ప్రతి పిలుపును నాయకులు, కార్యకర్తలు బాధ్యతాయుతంగా తీసుకుని విజయవంతం చేయాలన్నారు. పార్టీ నిర్ణయించిన కార్యాచరణకు అనుగుణంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని, ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. పార్టీ కష్టకాలంలో పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఓటర్లను చైతన్యపరచడం, గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదులో ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేయడం, గ్రామగ్రామాన పార్టీని బలోపేతం చేసేలా పక్కా ప్రణాళికతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇటీవల కర్ణాటకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో నాలుగు స్థానాల్లోనూ ఓటమి పాలైందని పేర్కొంటూ, తెలంగాణలోనూ ప్రస్తుతం కాంగ్రెస్ పరిస్థితి అంతకంటే ఘోరంగా ఉందని వ్యాఖ్యానించారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకునేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని కోరారు. గత ఎన్నికల్లో జరిగిన పొరపాట్ల నుంచి పాఠాలు నేర్చుకుని, రాబోయే ఎన్నికల్లో పకడ్బందీ వ్యూహంతో పనిచేయాలన్నారు. గత ఎన్నికల్లో స్వల్ప తేడాతో విజయం చేజారినప్పటికీ ఏనుగుల రాకేష్ రెడ్డి నిరంతరం ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజల మధ్యే ఉంటున్నారని నామా పేర్కొన్నారు. అలాంటి నాయకుడికి రాబోయే రోజుల్లో అండగా నిలిచి, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై విమర్శలు గుప్పించిన నామా.. రాష్ట్రంలో ఎక్కడ చూసినా కమిషన్ల వ్యవహారమే నడుస్తోందని, ప్రజల ఆస్తులు, సొమ్మును దోచుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అంటేనే దోపిడీ అన్న పరిస్థితి నెలకొందని విమర్శించారు. జిల్లాలో మంత్రుల ద్వారా జరిగిన అభివృద్ధి శూన్యమని వ్యాఖ్యానించారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులుఎదుర్కొంటున్నారని, ప్రజలు బీఆర్ఎస్ పక్షాన ఉన్నారని అన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో పల్లెలు, పట్టణాలు అభివృద్ధి చెందాయని, ఆ సమయంలో విద్యుత్, తాగునీరు, సాగునీటి విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారని నామా వివరించారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నాయకులు, కార్యకర్తలు నిరంతరం స్పందిస్తూ ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు, యువత, సీనియర్ల పరస్పరసమన్వయంతో ఒక టీమ్‌గా పనిచేయాలని, పార్టీ అధిష్ఠానం చేపట్టేకార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నామా పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో పార్టీ కోసం ప్రతి ఒక్కరూ మరింత పట్టుదలతో పనిచేస్తామధిరనియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో మధిర రూరల్, మున్సిపాలిటీ, ఎర్రుపాలెం మండలాల కోఆర్డినేటర్లు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు బాధ్యులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు వివాహ గృహప్రవేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 01 : షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాలలో నిర్వహించిన వివాహ గృహప్రవేశ శుభకార్యాలకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఆయన కుటుంబంతో కొద్దిసేపు ముచ్చటించి వారి ఆనందములో భాగస్వాములయ్యారు ఈ కార్యక్రమంలో షాద్నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ షాద్నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బీరంగూడెం జగన్మోహన్ రెడ్డి మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాష్ గౌడ్ తీగాపూర్ సర్పంచ్ జయప్రద జగన్మోహన్ రెడ్డి వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు మహాదేవపూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి మొగిలిగిద్ద సర్పంచ్ బుగ్గ కృష్ణ మాజీ సర్పంచ్ రాము లక్ష్మి రమేష్ సుధాకర్ గౌడ్ కొత్తూర్,మాజీ ఎంపీటీసీ, రాధాకృష్ణ గౌడ్ కాట్నా రవీందర్ తో పాటు పలువురు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

జవ్వాజి సామ్రాజ్యం పార్థివ దేహానికి నివాళి మధిర స్విమర్స్ అసోసియేషన్స్



మధిర నవంబర్ 01(సికె న్యూస్). మధిర సిమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో....ఈనాడు సీనియర్ జర్నలిస్ట్ యడ్లపల్లి శ్రీనివాసరావు అత్తగారు, రిటైర్డ్ ప్రభుత్వ హెచ్ఎం ఎడ్లపల్లి నటరాజ్ కుమార్ మాతృమూర్తి అయినజవ్వాజి సామ్రాజ్యం పరమపదించారు వారి పార్థివదేహాన్ని మధిర స్విమర్స్ జంగా నరసింహారెడ్డి సందర్శించి ఘన నివాళులర్పించారు

నివాళి అర్పించిన వారిలో పల్లపోతుల ప్రసాద్ రావు లింగంపల్లి అప్పారావు వేమూరి సునీల్ చెరుకూరి కృష్ణారావు చల్లా సత్యనారాయణ ఇన్ స్టైల్ రాము వందనపు శ్రీనివాసరావు మైలవరపు వీరభద్రరావు కందిమల్ల సైదేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు

రాహుల్ గాంధీ పిలుపుతో ప్రజాస్వామ్య పరిరక్షణకు సంఘీభావం -- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి (బాస్) ఆధ్వర్యంలో భారీగా పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు





సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 1: యాదాద్రి భువనగిరి జిల్లా:

ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు నిర్వహించిన 'దేశ్ బచావో -- ఓటు బచావో' కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి (బాస్) ఆధ్వర్యంలో నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్లడం, రాజ్యాంగ విలువలను కాపాడటం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని నాయకులు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి పౌరుడి ఓటుకు విలువ ఉంటుందని, ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. రాహుల్ గాంధీ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజల హక్కుల కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవు, పట్టణ అధ్యక్షుడు జానకి రాములు, పీఏసీఎస్ చైర్మన్ గరిసె రవి, వైస్ చైర్మన్ జక్క జంగారెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రేసు బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ నూతి రమేష్, మాజీ వైస్ ఎంపీపీ ఉమా బాల నరసింహా, వలిగొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భీమా నాయక్ పాల్గొన్నారు.

అలాగే మత్స్యగిరి, గుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ తుమ్మల శ్రీనివాస్, దేవస్థానం డైరెక్టర్లు, మండల నాయకులు, జిల్లా నాయకులు, యూత్ నాయకులు పాశం సత్తిరెడ్డి, పలుసం సతీష్ సమ రామిరెడ్డి ఐటిపాముల రవీందర్ బద్దం సంజీవరెడ్డి, దేశబోయిన బాలస్వామి రాణి మధు పాలకూర్ల వెంకటేశం, ఎమ్మె మల్లేశం, గుండు దానయ్య, మామిడి సత్తిరెడ్డి, మామిడి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ పీఏసీఎస్ డైరెక్టర్ మహిపాల్‌తో పాటు భువనగిరి నియోజకవర్గానికి చెందిన పలువురు జిల్లా, మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. రాహుల్ గాంధీ పిలుపుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణకు తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



మధిర నవంబర్ 01(సికె న్యూస్)దెందుకూరు సొసైటీ చైర్మన్ కోటా వెంకటకృష్ణ గారి మేనకోడలు శ్వేతాంజలి కృష్ణసాయిలినూతన వధూవరుల నిశ్చితార్థ వేడుక ఘనంగా జరిగింది.ఈ శుభ సందర్భంగా నూతన వధూవరులను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మార్కెట్ చైర్మన్ వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్ గ ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మధిర పట్టణ మాజీ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణ గుప్తా , రామాలయం చైర్మన్ వంగవీటి రాజశేఖర్ , కౌన్సిలర్లు యన్నం కోటేశ్వరరావు, బోడెపూడి రేవతి, ముప్వ వెంకయ్య బాబు, ఈదర అనిల్ కుమార్, మొండితోక సుధాకర్, కరివేద సుధాకర్, గుర్రాల శ్రీనివాసరెడ్డి, చల్లా శ్రీనివాసరెడ్డి, షేక్ జాకీర్ హుస్సేన్, మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు జింకల కోటేశ్వరరావు, గొల్లమందల శ్రీనివాసరావు, దర్శి కిరణ్ కుమార్, కనకపుడి రాము, కర్నాటి శ్రీనివాసరావు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐలు జిల్లా మహిళా కన్వీనింగ్ కమిటీ కన్వీనర్‌గా కలకుంట్ల జయ ఎన్నిక

మహిళా న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి -- ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు

మామిడి వెంకట్ రెడ్డి.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్1:ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) యాదాద్రి భువనగిరి జిల్లా రెండవ మహాసభల సందర్భంగా జిల్లా మహిళా కన్వీనింగ్ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ కన్వీనర్‌గా కలకుంట్ల జయ, కో-కన్వీనర్లుగా సంతోష, వెన్నెల ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా కీమా సరసిజ, రేణుక, సౌమ్య, నాగారం సరిత, వసంత రాణి, భాగ్యశ్రీ, సుమన్, కీర్తి, కొండమడుగు నాగమణి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బొల్లెపల్లి కుమార్ మాట్లాడుతూ మహిళా న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ కృషి చేయాలని సూచించారు. కోర్టుల్లో మహిళా న్యాయవాదులకు మౌలిక సదుపాయాలు, ప్రత్యేక విశ్రాంతి గదులు, మరుగుదొడ్లు, భద్రతతో పాటు వృత్తిపరమైన సమాన అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలని అన్నారు. మహిళా న్యాయవాదుల హక్కుల పరిరక్షణకు ఐలు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.

ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల దయానంద గుప్తా



చీర సారె పంచిన గూడూర్ సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా

షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 01 : షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం గూడూరు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరై గృహప్రవేశం వేడుకలు పాల్గొన్నారు ఈ సందర్భంగా సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సహకారం చేయడమే ఇందిరమ్మ ఇల్లు పథకం అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న గృహ నిర్మాణ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు కొత్త ఇంట్లో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని లబ్ధిదారి కుటుంబాలకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పల దయానంద గుప్తా ఉప సర్పంచ్ మీసాల ఆరోగ్యం గూడూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుల్ సిద్దు గౌడ్ వార్డు మెంబర్లు గుండు జ్ఞానేశ్వర్ పెండ్లి మడుగు అరవింద్ గౌడ్ గట్టు లక్ష్మి చంద్రయ్య మైలారం దయానంద్ మల్కాపురం మల్లేష్ కుమ్మరి యాదయ్య కాసారం రాజు దయాకర్ వడ్డే హనుమంతు గ్రామ ప్రజలు కుటుంబ సభ్యులు స్థానిక నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

నూతన శ్రీ పద్మ పెయింటింగ్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే....



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలో రాఘవేంద్ర కాలనీ నందు పద్మ పెయింటింగ్ షాప్ ను ఎమ్మెల్యే బండ్లకృష్ణమోహన్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యే కి షాప్ యజమాని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు...ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ తిమ్మారెడ్డి, మాజీ ఎంపీపీలు విజయ్ రాజారెడ్డి, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ రాజు, యువ నాయకులు ఉమర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ కృష్ణ ఫంక్షన్ హాల్ లో టీచర్ శివ సాయి ప్రసాద్ వెడ్స్ జె.దివ్య ల వివాహ వేడుకకు హాజరై, నూతన వధూవరులను అక్షింతలు వేసి, ఆశీర్వదించి హార్దిక శు భాకాంక్షలు తెలిపారు.....వీరి వెంట,బోయలగూడెం నాగరాజు, మోన్నయ్య,శ్రీనివాసులు,అమరేష్,తిమ్మప్ప గౌడ్,రామ్మోహన్ యాదవ్, బి.కె. వెంకటేష్,మాలిక్, జయరాముడు,శ్రీనివాసులు, వీరేష్,మరియు నాయకులు తదితరులు ఉన్నారు....

నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ జడ్పీటీసీ

బాసు శ్యామల హనుమంతు నాయుడు



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల ఈరోజు గద్వాల నియోజకవర్గం గద్వాల మండలం కాకులారం గ్రామంలో బి.రంగస్వామి నూతన గృహప్రవేశానికి హాజరై, వారు ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని,శుభాకాంక్షలు తెలిపారు.... అనంతరం,బాసు శ్యామల ని ఇంటి యజమాని శాలువాతో ఘనంగా సత్కరించారు....అదే విధంగా, గద్వాల పట్టణంలోని న్యూ హౌసింగ్ బోర్డు కాలనీ లో దుర్గామాత అమ్మవారి ఒడిబియ్యం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు ...
ఈ కార్యక్రమంలో మేస్త్రి శివన్న,తిమ్మప్ప గౌడ్,బస్వరాజు, ఆటో శివ,రామ్మోహన్ యాదవ్,కల్యాణ,మాలిక్,రవి నాయక్,జయరాముడు, శ్రీనివాసులు,వీరేష్,భాస్కర్,సుధాకర్,రమేష్,తరుణ్,రోహిత్, మహేందర్,నరేష్ ,మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.....

అనగాని సూరమ్మ చిత్రపటానికి బీజేపీ పార్టీల నాయకుల నివాళులు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా ఓబీసీ కార్యదర్శి అనగాని రామారావు మాతృమూర్తి అనగాని సూరమ్మ గారు ఇటీవల శివైక్యం చెందారు చింతకాని మండలం నాగులవంచ గ్రామం లో వారి స్వగృహం నందు జరిగిన దశదిన కర్మ కు సహచర బీజేపీ కుటుంబ సభ్యులతో కలిసి చిత్రపటానికి నివాళులు అర్పించటం జరిగింది. సూరమ్మ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతకాని బీజేపీ మండల అధ్యక్షులు కొండా గోపి, మధిర అసెంబ్లీ నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు, కిసాన్ మోర్చాజిల్లా అధ్యక్షులు నరుకుల్లా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గోదా మంగయ, కొరిపెల్లి శ్రీను, ఉపాధ్యక్షులు బక్క సత్యమూర్తి,రాజేష్ గుప్త,రెగన్ ప్రతాప్,గడీల నరేష్,రమేష్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

పేద ప్రజల ఎన్నో ఏళ్ల కల ప్రజాపాలన సీఎం గారి నాయకత్వంలో నెరవేరినది



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : మల్దకల్ మండలం ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఈరోజు గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం పరిధిలోని మేకల సొంపల్లి, పావనం పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. మేకల సొంపల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు రాఘవేంద్ర, ఆంజనేయులు లకు మరియు పావనం పల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులు రంగముని నేడు ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది .
నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కానుకను అందజేశారు .
ఎమ్మెల్యే కి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.
అదేవిధంగా దాసరపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ భరత్ రెడ్డి తమ్ముడి నూతన గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే హాజరై ఇంటి యజమానికి హార్దిక శుభాకాంక్షలు కనుక అందజేశారు...
ఎమ్మెల్యే మాట్లాడుతూ ....
నూతన ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులను తో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవడం జరిగినది. గద్వాల నియోజకవర్గంలో మొదటి విడత లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగినది. దాదాపుగా 2000 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న. త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలి. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి తో సాధ్యమైనది అని పేర్కొన్నారు. ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడతలో త్వరలో కూడా అర్హులైన లబ్ధిదారులు కు మంజూరు ఏవిధంగా కృషి చేస్తామని తెలిపారు.
ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కి గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కి గద్వాల నియోజకవర్గ ప్రజలందరి తరఫున ధన్యవాదాలు .....
ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ ...
ఎన్నో ఏళ్ళు గా మా సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి మాకు చాలా సంతోషంగా ఉన్నది మేము ఎల్లప్పుడూ సీఎం కి మంత్రి కి మా ఎమ్మెల్యే కి రుణపడి ఉంటామని వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి విక్రమ్ సింహారెడ్డి, మాజీ ఎంపీపీలు రాజారెడ్డి, విజయ్,మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి , సర్పంచ్ జయరాములు, సింగల్ విండో వైస్ చైర్మన్ విష్ణు మాజీ సర్పంచ్ భరత్ రెడ్డి, , నాయకులు అజయ్ రమేష్ రెడ్డి, వెంకటన్న, జయ రాములు, జీవన్ రెడ్డి, శివ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను ఢ వసతి గృహం ను ప్రారంభించిన ఎమ్మెల్యే .



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : ఈరోజు గద్వాల పట్టణంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవనం ఢ వసతి గృహం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా లిఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఢ ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి దంపతులు చే కళాశాల ను ప్రారంభించడం జరిగినది.
ఎమ్మెల్యే దంపతులు కళాశాలను సందర్శించి తరగతి గదులు, విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, ఇతర మౌలిక వసతులను పరిశీలించారు. అత్యాధునిక సదుపాయాలతో కళాశాల భవనాన్ని తీర్చిదిద్దడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.
ఎమ్మెల్యే మాట్లాడుతూ ....
గద్వాల ప్రాంత విద్యార్థులకు నర్సింగ్ విద్యను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో నిర్మించిన ఈ కళాశాల పనులు పూర్తయ్యాయని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించడంతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేలా కళాశాలను ఆధునిక హంగులతో నిర్మించినట్లు పేర్కొన్నారు. నర్సింగ్ కళాశాల అందుబాటులోకి వస్తే గద్వాల జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఉన్నత ప్రమాణాలతో నర్సింగ్ విద్యను అభ్యసించేందుకు స్థానికంగానే అవకాశం లభిస్తుందని తెలిపారు. వైద్య రంగంలో నర్సింగ్ సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని, ఈ కళాశాల భవిష్యత్తులో నైపుణ్యం కలిగిన నర్సింగ్ సిబ్బందిని తయారు చేయడంలో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.నర్సింగ్ కళాశాలలోని విద్యార్థులు మదర్ తెరిస్సా వలె సేవలు చేయాలి ప్రజలకు మెరుగైన వైద్య సేవ లను అందించాలని కోరారు.
ప్రభుత్వ ఆసుపత్రిలోని స్టాఫ్ నర్స్ లకు సంబంధించిన పోస్టులకు నర్సింగ్ కళాశాల విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. నర్సింగ్ కళాశాలలోని చదువుతూ రోడ్డు ప్రమాదంలో మరణించిన విద్యార్థులకు జ్ఞాపకార్థంగా ఒక ల్యాబ్ వారి పేరును జ్ఞాపకారథంగా కేటాయించాలని కోరారు.కళాశాల నిర్మాణ పనులు పూర్తయి ప్రారంభానికి సిద్ధం కావడంతో కళాశాల ప్రాంగణంలో సందడి నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు నర్సింగ్ కళాశాల విద్యార్థులతో కలిసి కళాశాలను సందర్శించారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ కళాశాలలోని సౌకర్యాలు, వసతులను పరిశీలించారు. భవిష్యత్తులో నర్సింగ్ కళాశాల విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకున్నారు.భవిష్యత్తులో ఈ ప్రాంతంలో మెడికల్ హబ్బుగా ఏర్పాటు చేసి హాస్పటల్ నర్సింగ్ కాలేజీ మెడికల్ కాలేజీ అన్ని ఒకే చోట ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలతో ఏ పార్టీ చేసే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్స్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి గడ్డం కృష్ణారెడ్డి బండ్ల రాజశేఖర్ రెడ్డి, సత్య రెడ్డి, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ జంబురామన్ గౌడ, ఎల్జీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్ మాజీ ఎంపీపీలు విజయ్ రాజా రెడ్డి మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, నర్సింగ్ కళాశాల, ప్రిన్సిపల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కంటమహేశ్వర స్వామి ఆశీస్సులు గ్రామం పై ఉండాలి



జిల్లా సర్పంచుల పోరం అధ్యక్షులు గుండు రామంజిగౌడ్

గరిడేపల్లి సి కె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు

మండల పరిధిలో ఉన్న కాచవారిగూడెం లో కంఠమహేశ్వర స్వామి సురమాంబ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన సర్పంచ్ రామాంజి గౌడ్ సూర్యాపేట జిల్లా సర్పంచుల అధ్యక్షులు తెలంగాణ గౌడ సమాజానికి సంబంధించిన కులదైవాలు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ వీరత్వానికి ప్రతీక కంఠమహేశ్వర స్వామి గౌడ సమాజం ఆరాధించే ఇష్టదైవంగా ప్రసిద్ధి చెందారు సురమాంబ తల్లితో కలిసి స్వామివారి కల్యాణోత్సవం గౌడ కుటుంబాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు కులవృత్తి మనకు జీవనాధారం కులదైవం మనకు ఆధ్యాత్మిక బలం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మనకు పోరాట స్ఫూర్తి గౌడ జాతి వర్ధిల్లాలి తెలంగాణ గడ్డపై 17వ శతాబ్దాలు జన్మించిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 1650 ఆగస్టు 18న జన్మించినట్లు శాతాత్మక కథనాలు పేర్కొంటున్నాయి జనగామ ప్రాంతంలో కిలాసాపూర్ ఆయనతో ముడిపడిన ముఖ్యమైన శారితాత్మక ప్రదేశం చిన్నతనంలో తండ్రిని కోల్పోయి పాపన్న తల్లి సర్వమ్మ ఎంతో కష్టపడి పెంచింది సాధారణ గౌడ్ కుటుంబంలో జన్మించిన ఆయన కులవృత్తిని కొనసాగిస్తూ సమాజంలో అసమానతలను జమీందారుల జాగీర్దార్ల ఆధిపత్యాన్ని ప్రశ్నించాడు సామాన్య ప్రజలను వివిధ కులవృత్తుల వారిని ఏకం చేసి సైన్యాన్ని నిర్మించారు మొగల్ పాలకులకు స్థానిక పెత్తందారుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడి తనకంటూ ఒక సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నారు కిలిసాపూర్ కోట ఆయన చరిత్రకు గుర్తుగా నిలిచింది ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జెనిగల శ్రీనివాస్ లకారం మాజీ సర్పంచ్ గురుపాదం హుజూర్నగర్ మాజీ గౌడ సంఘ అధ్యక్షులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు పెద్ద గౌడు గుడిపడి నరేందర్ నల్లగొండ వాస్తవ్యులు అయితగాని శ్రీనివాస్ అయితగాని సత్యనారాయణ అయితగాని శ్రీనాథ్ వీరాంజి తదితరులు పాల్గొన్నారు

ఢిల్లీలో తెలంగాణ భవన శబరి గెస్ట్ హౌస్ లో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కుని కలిసిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. ఢిల్లీలోని తెలంగాణ భవన్ శబరి గెస్ట్ హౌస్‌లో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ని కలిసిన పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యదవ్, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మడుపల్లి భాస్కర్, గాంధీనగర్ ఉపసర్పంచ్ వంగూరు రమేష్, కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య వనం బాబులి, లికూరపాటి రాములిబండి రవి కుమార్ తదితర ముఖ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

అనంతసాగర్ గ్రామంలో ఎంఎస్ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక..



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని మండలం అనంతసాగర్ గ్రామ నాయకులు వేల్పుల శ్రీకాంత్ అధ్యక్షతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతకాని మండల అధ్యక్షులు నారపోగు నాగేంద్రబాబు, జిల్లా నాయకులు పగిడిపల్లి రవీంద్ర చిర్రా ఉపేందర్ కుక్కల దిలీప్ కుమార్ మాదిగ మాట్లాడుతూ...
భవిష్యత్తులో అన్ని రాజకీయ విద్యార్థి సంఘాలకు దీటుగా ఎమ్మెస్ ఎఫ్ ఎదగాలని మంద కృష్ణ మాదిగ ఆశయాలే మన జీవిత ఆశయాలుగా పనిచేయాలని కోరారు
ఎమ్మెస్ ఎఫ్ గ్రామ అధ్యక్షుడిగా వేల్పుల సంతోష్ కుమార్, అధికార ప్రతినిధి వేల్పుల అచ్చయ్య,ప్రధాన కార్యదర్శి రాయల మనోజ్, కార్యదర్శి ఇటుక రాళ్ల ఉదయ్, ప్రచార కార్యదర్శి వేల్పుల సాయి, ఉపాధ్యక్షులు వేల్పుల ప్రశాంత్, ఎన్నుకోవడం జరిగింది.కమిటీ సభ్యులుగా వేల్పుల సాయి, రాయల మహేష్ , వల్లపు విష్ణు, సూర్య పల్లి రిషి, వేల్పుల అసిన్ పట్టా సన్నీ, వేల్పుల అభినవ్, వల్లపు గోపీనాథ్, కన్నెగంటి శ్రీమంత్, తదితర విద్యార్థులను ఎన్నుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ నాయకులు వేల్పుల క్రాంతి, నగిరీకంటి గోపి, నగిరికంటి ఉపేందర్ ,రాయల నాగబాబు, వేల్పుల వెంకటేశ్వర్లు తదితరులు గ్రామ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ రద్దు చేసే వరకు పోరాటం ఆగదు

- సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ పై ఉద్యమానికి మంత్రి సంపూర్ణ మద్దతు
- ప్రజల ఆరోగ్యమే ముఖ్యం డంపింగ్ యార్డ్ రద్దు కావాల్సిందే
- డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా ఉద్యమకారులతో కలిసి పోరాడుతాం
- సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ రద్దు వరకు మీ వెంట ఉంటా మంత్రి
- పర్యావరణ పరిరక్షణ కోసం ఐక్య పోరాటం చేస్తాం



షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి నవంబర్ 01 రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ రద్దయ్య వరకు పర్యావరణ ఉద్యమకారులతో కలిసి పోరాటం ఆగదని మంత్రి చంద్రశేఖర్ శర్మ అన్నారు సిద్ధపూర్ డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు రద్దు చేసే వరకు పర్యావరణ ఉద్యమకారుల తో చేపట్టే పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇస్తామని మంత్రి చంద్రశేఖర్ శర్మ సిస్టం చేశారు డంపింగ్ యార్డ్ వల్ల ప్రజలకు పర్యావరణానికి కలిగే ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని ఉద్యమకారుల ఆదోలను అండగా ఉంటామని తెలిపారు ప్రజల ఆరోగ్యం పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంటుందని పేర్కొన్నారు సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారమే వరకు ఉద్యమకర్త పోరాటం కొనసాగిస్తాని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా చంద్రశేఖర్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వాలు పేదలు ఎక్కువగా ఉండే ప్రాంతాలను గిరిజన అవసరాలను ఎంచుకొని ఎవ్వరు అడగరని ఉద్దేశంతో ఈలాంటి కుట్రలు పన్నుతాయని ఇక్కడ వ్యవసాయానికి అనుకూల భూములు పంట పండించే ప్రజలు అత్యధికంగా ఉన్నారని కూరగాయలు పండ్లు ఉత్పత్తులు హైదరాబాద్ పట్టణానికి ఇచ్చే గ్రామం సిద్ధాపూర్ గ్రామం అని అన్నారు ఇక్కడ కొత్తూరు మండలానికి ప్రసిద్ధిగాంచిన జహంగీర్ పీర్ దర్గా ఉన్నది ఈ ప్రభుత్వానికి కనిపించలేదా ఇక్కడ పడే వర్షం గొలుసు కట్టు చెరువుల వల్ల ఈ కలుషితమైన నీరు హిమాయత్ సాగర్ లోకి వెళ్లే హైదరాబాద్ పాత బస్తికి తాగునీరు అందిస్తుంది ఇక్కడికి ప్రజలు కూడా అనారోగ్యం పాలవుతారని, ఇక్కడ ప్రజలకు చెప్పి వారి మద్దతు కూడా తీసుకొని ఈవిధంగా ప్రయత్నాలు చేయాలని కోరారు ఈ సమావేశానికి జేఏసీ చైర్మన్ రాంబాబు నాయక్ అధ్యక్షత వహించారు 29వ రోజు రిలే నిరాహార దీక్షలో కోడిచెర్ల గ్రామ ప్రజలు కూర్చున్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మైనార్టీ మోర్చా హర్షర్ పాషా సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ నాణ్యూ, జేపీసీ కన్వీనర్ వినపాక ప్రభాకర్ కో చైర్మన్ వడ్డే బాలయ్య శ్రీనివాస్ రెడ్డి కో కన్వీనర్ గూని మహేష్ బీచ్ నాయక్ గ్రామ కమిటీ నాయకులు రాజేందర్రెడ్డి శ్రీధర్ చారి నరేందర్ రెడ్డి బాబు రాజ్ నాయక్ నాగేష్ నాయక్ మరియు కొడిచెర్ల సర్పంచ్ దయ్యాల కృష్ణయ్య మాజీ సర్పంచ్ జంగయ్య ఉపసర్పంచ్ ఇదొమోనీ జంగయ్య మల్లేష్ మహేష్ ప్రతాపరెడ్డి కృష్ణారెడ్డి రాజప్ప బీసీ శేఖర్ శ్రీనివాస్ నవీన్ శ్రీకాంత్ మణికంఠ పాల్గొన్నారు

పొద్దుటూరు గ్రామం టు గొల్లపూడి గ్రామం వరకు మంజూరైన నూతన రోడ్డు శంకుస్థాపన శిలాఫలకం

- పనులు పరిశీలిస్తున్న సర్పంచ్ మొగిలి కృష్ణయ్య



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని మండలం పొద్దుటూరు గ్రామానికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో ప్రొద్దుటూరు గ్రామం టు గొల్లపూడి గ్రామం వరకు మంజూరైన నూతన రోడ్డు విస్తరణ పనులు త్వరలో ప్రారంభం కానున్న సందర్భంగా ప్రొద్దుటూరు గ్రామంలో ఏర్పాటు చేస్తున్న శంకుస్థాపన శిలాఫలకం పనులను పర్యవేక్షిస్తున్న ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ మొగిలి కృష్ణయ్య మరియు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా ఎన్నికైన టీఎస్యూటీఎఫ్ మధిర మండల కమిటీ



మధిర నవంబర్ 01 (సికె న్యూస్)టీఎస్యూటీఎఫ్ మధిర మండల 13వ మహాసభలో 2026--27 సంవత్సరానికి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మధిర టీవీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా బండారు నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా ఈ.వీరయ్య, ఉపాధ్యక్షులుగా కాజా సునీత, పఠాన్ బాజీఖాన్, కోశాధికారిగా బైర్ల చెన్నయ్య ఎన్నికయ్యారు.కార్యదర్శులుగా జి.బి.ఎం.ఎస్. రాణి, షేక్ లాల్ అహ్మద్, ఏ.కొండలరావు, చేడె రాణి, ఎం.రాజు, ఎల్.నాగేశ్వరరావు, బొబ్బిళ్లపాటి రమేష్ బాబు, జి.విజయలక్ష్మి, డి.కవిత, ఎస్.గోపిచంద్, ఆడిటర్గా డి.మహేంద్ర కుమార్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి అనుమోలు కోటేశ్వరరావు, పర్యవేక్షకులుగా షేక్ నాగూర్ వలి, ఏ.వినోదరావు, మహమ్మద్ రఫీ వ్యవహరించారు.

ప్రాథమిక పాఠశాల మరమ్మతులకు నిధులు మంజూరు



సి కే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ : ఈ రోజు వాజేడు మండలంలోని పెనుగోలు గ్రామంలో ఏఎన్ఎస్ ఆదివాసి నవనిర్మాణ సేనా నాయకులు పాయం శివాజీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఎన్ఎస్ ఆదివాసి నవనిర్మాణ సేనా రాష్ట్ర సోషల్ మీడియా ప్రతినిధి పాయం అజయ్ మాట్లాడుతూ రేపు 2-11-2026 న వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసి హక్కులు 1/70 మరియు పీసా చట్టాలు అమలు కొరకు జరిగే మహా ధర్నాకు ఆదివాసి సర్పంచులు,వార్డు సభ్యులు, ప్రతి ఒక్క ఆదివాసీ ప్రజా ప్రతినిధులు,యువతి యువకులు మహిళలు ఆదివాసి పెద్దలు అందరూ అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయలని, ఆదివాసీ హక్కుల చట్టాల అమలు కోసం ప్రతి ఒక్కరూ కదం తొక్కలని, భవిష్యత్ తరాలు ఆగం కాకుండా ఉండాలంటే, అందరూ కదలాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే 1/70 చట్టం, పీసా చట్టాలన్ని కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నాయని, ఇప్పటికైనా ఆదివాసీలు కళ్ళు తెరుచుకోకపోతే భవిష్యత్తు తరాలు బుగ్గిపాలు అవుతాయని ఏఎన్ఎస్ ఆదివాసి నవనిర్మాణ సేనా రాష్ట్ర సోషల్ మీడియా ప్రతినిధి పాయం అజయ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎస్ నాయకులు పాయం శివాజి, కృష్ణ మూర్తి, బొగ్గుల మల్లయ్య, సారక్క, రవి, మహేష్, రజినీ కాంత్,సతీష్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మహా ధర్నాను విజయవంతం చెయ్యాలి-

- 1/70 , పీసా చట్టాల అమలుకై ఆదివాసీలంతా కదలాలి=ఆచీం రాష్ట్ర సోషల్ మీడియా ప్రతినిధి పాయం.అజయ్

పులివెందులలో రీపోలింగ్ జరపాలి

పులివెందుల: సి కె న్యూస్ ప్రతినిధి స్థానిక ఎన్నికల్లో మున్సిపల్ పోల్ సందర్భంగా పట్టపగలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్మోహన్రెడ్డి ఫైర్ అయ్యారు. పులివెందులలో బరి తెగించిన టీడీపీ తెల్లవారుజాము నుంచే పోలింగ్ బూత్లు స్వాధీనం చేసుకుందని, పట్టణంలో మొత్తం 80 బూత్లో ఉంటే, ఏకంగా 70 బూత్ల నుంచి వైయస్సార్సీపీ ఏజెంట్లను తరిమేశారని ఆయన వెల్లడించారు. వారందరినీ స్వయంగా మీడియాకు చూపిన ఆయన, ఆ తర్వాత ఆర్ఓ వద్దకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. పులివెందులలో ఇన్ని అరాచకాలు జరుగుతున్నాయి కాబట్టి, ఇక్కడ రీపోలింగ్ జరపాలని శ్రీ వైయస్ జగన్ డిమాండ్ చేశారు. ఇంత అప్రజాస్వామికంగా జరిగే ఎన్నికలు.. అసలు ఎన్నికలేనా? అని శ్రీ వైయస్ జగన్ గట్టిగా నిలదీశారు.

మీడియా ప్రశ్నలకు బదులిస్తూ మాట్లాడిన శ్రీ వైయస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..:

పులివెందులలో రీపోలింగ్ జరపాలి:

రాష్ట్రంలో పట్టపగలే ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోంది. అధికార పార్టీ యథేచ్ఛగా రిగ్గింగ్ చేస్తోంది. పులివెందులలో 80 పోలింగ్ బూత్లు ఉంటే, వాటిలో 70 బూత్లలో వైయస్సార్సీపీ ఏజెంట్లను తరిమేశారు. ఇప్పుడు వారందరినీ పులివెందుల ఆర్ఓ దగ్గరికి తీసుకెళ్తున్నా. అసలు మా పార్టీ ఏజెంట్లు లేకుండా ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని నిలదీయబోతున్నాను. వీటన్నింటి నేపథ్యంలో పులివెందులలో రీపోలింగ్ జరపాలని డిమాండ్ చేయబోతున్నాను.

తెలుగుదేశం గుండాల స్వైర విహారం:

పులివెందులలో తెలుగుదేశం పార్టీ, తెలుగుదేశం గుండాలు దగ్గరుండి ఏజెంట్లను పోలింగ్ బూత్ల నుంచి లాగి బయటకు పంపేశారు. ఎక్కడా మా పార్టీ ఏజెంట్లను బూత్ల్లోకి పంపించే కార్యక్రమం జరగలేదు. పోలీసులు దగ్గరుండి, తెలుగుదేశం వారికి సహకరిస్తున్నారు.

అసలు ఇది ప్రజాస్వామ్యమేనా? మనం ప్రజాస్వామ్య వ్యవస్థలోనే ఉన్నామా? అన్న సందేహం కలుగుతోంది.

పులివెందులలో ఇదీ అరాచక పర్వం. అందరికీ తెలిసే ఇదంతా..:

పులివెందులలో ఇన్ని జరుగుతున్నా కనీసం అడిగే నాథుడు లేడు.

ఎస్పీకి ఫోన్ చేశాం. కలెక్టర్కు ఫోన్ చేశాం. కానీ ఏ మాత్రం ప్రయోజనం లేదు. పొద్దున నుంచి పులివెందులలో జరిగిన ఘటనల క్రమం చూస్తే.. తెల్లవారుజామున 4 గం. నుంచే తెలుగుదేశం పార్టీ వాళ్ళు బూత్లు ఆక్రమించారు. అలా పోలింగ్ కేంద్రాలు ఆక్రమించి, ఓటర్లను భయభ్రాంతులను గురి చేస్తున్నారు. మా పార్టీ చైర్పర్సన్ అభ్యర్థి ప్రమీలమ్మపై దాడి చేశారు. పోలింగ్ ఏజెంట్ సునంద చెయ్యి విరగ్గొట్టారు.

ఓటు వేయడానికి వచ్చిన ప్రజలను పోలింగ్ కేంద్రాల వద్దే అడ్డుకున్నారు. మహిళలను బెదిరించారు. ఓటర్ స్లిప్లను బలవంతంగా లాక్కొని వెనక్కి పంపించారు. అలా పోలింగ్ బూతులను ఆక్రమించి దొంగ ఓట్లు వేస్తున్నారు. అసలు ఓటర్ వచ్చే సరికే, దొంగ ఓట్లు వేస్తున్నారు.

మరోవైపు పోలీసులు టీడీపీ కార్యకర్తలకు సహకరిస్తూ, వైయస్సార్సీపీ పోలింగ్ ఏజెంట్లను అడ్డుకుంటున్నారు. పలు చోట్ల లాఠీఛార్జ్ చేశారు. మా పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిని బలవంతంగా పోలీసులు జీప్లోకి ఎక్కించుకొని పోయారు.

మీడియాపైనా దాడి:

ఎన్నికల అక్రమాలు చిత్రీకరిస్తున్న ఇండియా టుడే ఛానల్, ఎన్టీవీ ఛానల్ రిపోర్టర్లు, కెమెరామెన్ల మీద దాడి చేశారు. వారి కెమెరాలు, సెల్ ఫోన్లు ధ్వంసం చేశారు.

తమను ఓటు వేయనీయడం లేదని చివరకు ఓటర్లు ధర్నాకు దిగుతున్నా పట్టించుకునే నాథుడు లేడు. కనీసం వారిని తీసుకెళ్లి ఓట్లు వేయించే కార్యక్రమం కూడా జరగడం లేదు. అంత దారుణమైన పరిస్థితి ఉంది.

ఇక్కడ నా ఇల్లు, ఓటు ఉంది కాబట్టి, ఈ బూత్లో మాత్రమే మా పార్టీ ఏజెంట్లను కూర్చోబెట్టారు. ఇంకా ఆశ్చర్యం ఎక్కడ కనిపిస్తుందంటే.. పులివెందులతో పాటు, కడప, జమ్మలమడుగు, చిత్తూరు, మాచర్ల, చిలకలూరిపేట, తాడిపత్రి, మదనపల్లి, చీమకుర్తి, కుప్పంలో కూడా ఇవే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

తప్పుడు సంప్రదాయం మొదలుపెట్టారు. మరి రేపు..?:

నిజంగా నేను చంద్రబాబునాయుడుని అడుగుతా ఉన్నాను. 'సిగ్గుండాలయ్యా నీకు చంద్రబాబునాయుడు'. ఇదే ఎస్సీని కూడా అడుగుతున్నాను. టీడీపీకి సహకరిస్తున్న కలెక్టర్లు, ఎస్పీలను అడుగుతున్నాను. ఇప్పుడు మీరు సెట్ చేస్తున్న ఒక తప్పుడు సంప్రదాయం, రేపు పొద్దున రాబోయే రోజుల్లో ఎలా ఉండబోతుంది?. భావితరానికి మీరు పంపిస్తున్న మెసేజ్ ఏమిటి?.

రేపు పొద్దున ఇంకా ఎన్నికలు అనేవి ఆంధ్ర రాష్ట్రంలో జరగవు. ఈ మాదిరిగా కక్షలు, కార్పణ్యాలతో, ఇలా ఎలక్షన్లు నిర్వహిస్తే రేపు పొద్దున ఇంకొక పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు, మీరు గతంలో ఇదే మాదిరిగా చేస్తే తప్పు లేనప్పుడు, మేము చేస్తే తప్పు ఏముంది అని.. కార్యకర్తలు కూడా తిరగబడతారు. అలా ఇప్పుడు మీరు ఒక తప్పుడు సంప్రదాయం మొదలు పెడుతున్నారు.

సీఎంగా చంద్రబాబు అనర్హుడు:

చంద్రబాబునాయుడు దాదాపు 80 ఏళ్ల వయసులోకి వచ్చిన తర్వాత కూడా ఇటువంటి దరిద్రమైన పనులు చేస్తూ, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న పరిస్థితులు చూస్తే, అసలు ఈ మనిషి ముఖ్యమంత్రిగా కొనసాగడానికి ఒక్క రోజు కూడా అర్హుడు కాదు. రొటేషన్ పద్ధతిలో ఓట్లన్నీ వీళ్ళంతకు వీళ్ళే గుద్దుకుంటా ఉన్నారు. కళ్ళ ముందే ఇలా ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతోంది. ఇక్కడ బందోబస్తు కోసం 1000 మంది పోలీసులను తీసుకొచ్చినట్లు చెప్పారు. అసలు ఆ పోలీసులను ఎందుకు తీసుకొచ్చారంటే ఈ అక్రమాలకు సపోర్ట్ చేయడం కోసం. కళ్లెదుటే అన్నీ. సుప్రీంకోర్టు ఆదేశాలూ భేఖాతరు:

మన కళ్ళెదుటే ఇన్ని వందల మంది ప్రతి బూత్ దగ్గర కనిపిస్తున్నారు. పక్కాగా తెలుగుదేశం పార్టీ గుండాలు కనిపిస్తున్నారు. అయినా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోరు. 70 బూత్ల్లో నుంచి మా పార్టీ ఏజెంట్లను తరిమేశారు. ఇదే విషయం ఎస్పీకి ఫోన్ చేసి అడిగాను. ఆయనకన్నీ తెలుసు. అన్నీ చూస్తూ అలాగే ఊర్కుంటారు. కలెక్టర్కు కూడా అన్నీ తెలుసు. అయినా ఆయన అలాగే అన్నీ చూస్తూ కూర్చుంటారు. మరి అలాంటప్పుడు ఇది ఏ రకంగా నిజమైన ఎన్నిక?.

పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు అమర్చాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. మరి ఎన్ని చోట్ల ఆ ఏర్పాట్లు చేశారు? సీసీ టీవీ లైవ్ ఫుటేజ్ లేకుండా మీరు ఏ రకంగా ఎన్నికలు నిర్వహిస్తున్నారు?.

చివరకు ఏ స్థాయికి దిగజారారంటే..

నా ఛాపర్ ప్రయాణంపైనా కుట్ర చేశారు:

బెంగళూరు నుంచి ఛాపర్లో నేను బయలుదేరాను. ఇక్కడికి రావడానికి నిన్న అనుమతి కూడా ఇచ్చారు. కానీ, నా ఛాపర్ ప్రయాణం మధ్యలో ఉండగా, పులివెందులలో ఛాపర్ ల్యాండింగ్కు అనుమతి నిరాకరించారు. పులివెందులలో జగన్ ఛాపర్ ల్యాండ్ కావొద్దు. 3 గం. తర్వాతే నేను ఇక్కడికి రావాలని అన్నారు. అలా అంటూ, నిన్న ఇచ్చిన పర్మిషన్ రద్దు చేసినట్లు ప్రకటించారు.

దీంతో విషయాన్ని నేరుగా పౌర విమానయాన శాఖకు చెప్పడం జరిగింది. దాంతో వారు అధికారుల నిర్ణయాన్ని తీవ్రంగా తప్పు బట్టారు. ఛాపర్ ల్యాండింగ్కు నిన్న పర్మిషన్ ఇచ్చి, హఠాత్తుగా ఈరోజు దాన్ని రద్దు చేయడాన్ని ఆ శాఖ అధికారులు తప్పు బట్టారు. అంతే కాకుండా ఛాపర్ మార్గమధ్యలో ఉన్నప్పుడు ఇలా ల్యాండింగ్ పర్మిషన్ రద్దు చేయడం సరికాదని వారు తేల్చి చెప్పడంతో, ఎట్టకేలకు ఇక్కడ ఛాపర్ ల్యాండింగ్కు ఒప్పుకున్నారు. అంటే ఏ స్థాయిలో కుట్ర జరుగుతోంది అన్న విషయం అర్థం చేసుకోవచ్చు.

అందుకే అలాంటివి పుట్టుకొస్తున్నాయి:

పెద్దలంతా కలిసి ఇలా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుంటే ఎలా?. నక్సలిజం అనేది ఎక్కడి నుంచి పుడుతుంది?. ప్రజలను కాపాడాల్సిన వాళ్లే, ప్రజలను భక్షించే కార్యక్రమాలు చేసినప్పుడు, ప్రజలను కాపాడాల్సిన వారే, ప్రజలకు అన్యాయం చేసినప్పుడు నక్సలిజం పుడుతుంది, కాక్రోచ్లు పుడతాయి.

రాష్ట్రంలో దయనీయ పరిస్థితి:

ఈరోజు రాష్ట్రంలో పరిస్థితి దయనీయంగా మారింది. దానికి కారణం పాలకులుగా ఉన్న వారు. వారు తమ మనస్సాక్షిని అడగాలి. మీరు చేస్తున్న పాలన బాగుందా అని? ఒకవేళ మీరు చేస్తున్న పాలన బాగుంటే, మరీ ఈ స్థాయికి దిగజారాల్సిన అవసరం ఉందా?

సూపర్ సిక్స్లు లేవు. సూపర్ సెవెన్లు లేవు. ప్రజలకి ఇచ్చిన బాండ్లు అన్నీ ఒట్టివే అయ్యాయి. దీంతో ఎక్కడికక్కడ ప్రజలు నిలదీస్తున్నారు. మరోవైపు వ్యవస్థలన్నీ కుప్పకూలాయి. పిల్లలకు ఫీజ్ రీయంబర్స్మెంట్ లేక.. విద్యాదీవెన, వసతిదీవెన రాక పిల్లలు తిరగబడుతున్నారు. ఉద్యోగస్తులకు మేనిఫెస్టోలో చెప్పినవి ఏవీ అమలు కాక, వారూ తిరగబడుతున్నారు. మహిళలకు చివరికి సున్నా వడ్డీ కూడా రద్దు చేశారు. దాంతో వారూ తిరగబడుతున్నారు. రైతులకు ఏ ఒక్కరికి గిట్టుబాటు ధర రావడం లేదు, రైతులకు ఇచ్చిన హామీలన్నీ మోసాలుగా తేలడంతో, వారూ తిరగబడుతున్నారు.

అనగాని సూరమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలు మాలవేసి నివాళులర్పించిన గౌడ్ సంఘం నాయకులు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని మండలం నాగులవంచ క్రీ,,శే, అనగాని సూరమ్మ దశదినకర్మ అనగాని రామారావు గౌడ్ బిజెపి జిల్లా నాయకులు మాతృమూర్తి కి నివాళులర్పించిన అమరగాని వెంకన్న గౌడ్ రాష్ట్ర గౌడ సంఘ నాయకులు ఈవి రమేష్ గౌడ్ రాష్ట్ర బిజెపి నాయకులు, శ్రీ సర్దార్ డాక్టర్ తోడేటి దుర్గాప్రసాద్ గౌడ్ ఆధార్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, కుక్కల నాగేశ్వరరావు గౌడ్ ఆధార్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, అరవపల్లి నరసింహారావు గౌడ్, మంద ప్రసాద్ గౌడ్ బైరు రామ్మూర్తి గౌడ్ శెట్టి లిశీగయ్య గౌడ్ శ్రీ ముప్పిడి గాంధీ గౌడ్ గవిని హనుమంతరావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నవరంలో వైసిపి నాయకులు విస్తృతంగా ప్రచారం



చోడవరం, సి కే న్యూస్ స్థానిక ఎన్నికల్లో భాగంగా చోడవరం పట్టణంలోని అన్నవరంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పందిరి శ్రీనివాసరావు, పుల్లేటి వెంకటేష్ తదితరులు వైసిపి ఎంపీటీసీ అభ్యర్థి గుంతల చినరాజు ను గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి జడ్పిటిసి అభ్యర్థిగా డివిఆర్ ను, ఎంపీటీసీ అభ్యర్థిగా గుంతల చినరాజును గెలిపించాలని కోరారు. ప్రజల నుండి విశేష స్పందన లభించింది. పోటీ చేస్తున్న ఎంపీటీసీ అభ్యర్థితో పాటు వైసిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తున్నారు.

ఎన్టీఆర్ 'డ్రాగన్'కు ఇద్దరు సంగీత దర్శకులా .. అసలు కథేంటి?

యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కలయికలో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'డ్రాగన్'పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన నాలుగు నిమిషాల నిడివి ఉన్న గ్లింప్స్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. ముఖ్యంగా ఎన్టీఆర్ పాత్ర తీరు, ఆయన చెప్పిన పవర్‌ఫుల్ డైలాగులు అభిమానులను ఆకట్టుకున్నాయి. ఈ నేపథ్యంలో సినిమాకు సంబంధించిన మరో ఆసక్తికరమైన వార్త ఇప్పుడు ఫిల్మ్ నగర్ వర్గాల్లో చర్చకు దారితీసింది.



'డ్రాగన్' చిత్రానికి ఇప్పటికే సంగీత దర్శకుడు రవి బసూర్ పనిచేస్తున్నారనే ప్రచారం ఉంది. అయితే తాజాగా మరో సంగీత దర్శకుడు శశ్వత్ సచ్‌దేవ్ పేరు తెరపైకి రావడంతో కొత్త చర్చ మొదలైంది. రవి బసూర్ స్థానంలో శశ్వత్ సచ్‌దేవ్‌ను తీసుకుంటున్నారా? లేక ఈ భారీ ప్రాజెక్ట్‌కు ఇద్దరు సంగీత దర్శకులు కలిసి పనిచేయబోతున్నారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ ఇద్దరూ ఈ సినిమాకు సంగీతం అందిస్తే ప్రేక్షకులకు సరికొత్త సంగీత అనుభూతి లభించే అవకాశం ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

రవి బసూర్ మాస్ నేపథ్య సంగీతం, శశ్వత్ సచ్‌దేవ్ విభిన్నమైన సంగీత శైలి కలిస్తే తెరపై ఎలాంటి ప్రభావం చూపుతుందోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రశాంత్ నీల్ సినిమాల్లో యాక్షన్ సన్నివేశాలతో పాటు నేపథ్య సంగీతానికి ప్రత్యేక స్థానం ఉంటుంది. ముఖ్యంగా భారీ యాక్షన్ సన్నివేశాలను మరింత ప్రభావవంతంగా చూపించడంలో సంగీతం కీలక పాత్ర పోషిస్తుంది. 'డ్రాగన్' కథలోనూ భావోద్వేగాలు, యాక్షన్ ప్రధానంగా ఉండనున్నాయనే ప్రచారం నేపథ్యంలో సంగీతంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని టాక్. 1967 నాటి ఆఫ్ఘనిస్తాన్ పరిస్థితుల నుంచి గోల్డెన్ ట్రయాంగిల్ వరకు సాగే కథాంశంతో ఈ సినిమా రూపొందుతోందని వార్తలు వస్తున్నాయి. ఇలాంటి నేపథ్యానికి తగ్గట్టుగా సంగీతం, నేపథ్య స్వరాలు ఉండటం చాలా ముఖ్యమని సినీ అభిమానులు భావిస్తున్నారు. ఇటీవల విడుదలైన 'వార్ 2'తో ఆశించిన స్థాయి విజయాన్ని అందుకోలేకపోయిన ఎన్టీఆర్.. 'డ్రాగన్'తో మరోసారి పాన్ ఇండియా స్థాయిలో తన సత్తా చాటాలని అభిమానులు కోరుకుంటున్నారు. అందుకే ఈ సినిమాకు సంబంధించిన ప్రతి అప్‌డేట్‌పై ఆసక్తి చూపిస్తున్నారు. అయితే రవి బసూర్, శశ్వత్ సచ్‌దేవ్ ఇద్దరూ కలిసి పనిచేస్తున్నారా? లేక సంగీత దర్శకుడి విషయంలో మార్పు జరిగిందా? అనే అంశాలపై చిత్ర బృందం నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన రాలేదు.

పవన్ కల్యాణ్ 33వ సినిమాకు రంగం సిద్ధం..

దర్శకుల రేసులో అనిల్ రావిపూడి, వంశీ పైడిపల్లి..!



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా ప్రజాసేవ, పాలనా వ్యవహారాల్లో బిజీగా ఉన్న పవర్ స్టార్ పవన్ కల్యాణ్ మళ్లీ వెండితెరపై సందడి చేయనున్నారనే దాని గురించి టాలీవుడ్‌లో ఆసక్తికరమైన చర్చ మొదలైంది. రాజకీయాల్లో కీలక బాధ్యతలు చేపట్టిన తర్వాత పవన్ సినిమాలకు దూరమవుతారని చాలామంది భావించారు. అయితే తన అభిమానుల కోసం మరో చిత్రాన్ని పట్టాలెక్కించేందుకు ఆయన సిద్ధమవుతున్నారనే ప్రచారం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. పవన్ కెరీర్‌లో 33వ సినిమాగా ఈ ప్రాజెక్ట్ తెరకెక్కనుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత దిల్ రాజు తన శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సంస్థపై నిర్మించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో పవన్ కల్యాణ్, దిల్ రాజు కలయికలో వచ్చిన 'వకీల్ సాబ్' మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో పవన్ నటనకు ప్రేక్షకుల నుంచి ప్రశంసలు దక్కాయి. ఇప్పుడు మరోసారి ఈ ఇద్దరూ కలిసి పనిచేయబోతున్నారనే వార్త అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. తన రాజకీయ, పాలనా బాధ్యతలకు ఇబ్బంది కలగకుండా పవన్ ఈ సినిమా కోసం ప్రత్యేకంగా కాల్‌షీట్లు కేటాయించనున్నారనే ప్రచారం కూడా సాగుతోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. పవన్ 33వ సినిమాకు దర్శకత్వం వహించే అవకాశం ఎవరికి దక్కుతుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ ప్రాజెక్ట్ కోసం ఇద్దరు ప్రముఖ దర్శకుల పేర్లు వినిపిస్తున్నాయి. వారిలో ఒకరు అనిల్ రావిపూడి కాగా, మరొకరు వంశీ పైడిపల్లి. కమర్షియల్ ఎంటర్‌టైనర్లతో వరుస విజయాలు అందుకుంటున్న అనిల్ రావిపూడి ప్రస్తుతం వెంకటేశ్, కల్యాణ్ రామ్ కలయికలో తెరకెక్కనున్న మల్టీస్టారర్ పనుల్లో బిజీగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు వంశీ పైడిపల్లి బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్‌తో సినిమా చేస్తున్నారు. ఈ ఇద్దరిలో పవన్ సినిమాకు దర్శకత్వం వహించే అవకాశం ఎవరికి దక్కుతుందనే దానిపై ఇంకా స్పష్టత లేదు. ఈ సినిమాలో పవన్ సరసన నటించే హీరోయిన్ విషయంలోనూ పలు పేర్లు తెరపైకి వస్తున్నాయి. 'సప్త సాగరదాచే ఎల్లో' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన రుక్మిణి వసంత్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ప్రస్తుతం ఆమె ఎన్టీఆర్ నటిస్తున్న 'డ్రాగన్' సినిమాలోనూ నటిస్తున్నారు. మరోవైపు 'ది రాజా సాబ్'తో ప్రేక్షకులను పలకరించనున్న మాళవిక మోహనన్ పేరును కూడా పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే వీరిలో ఎవరినైనా హీరోయిన్‌గా ఎంపిక చేశారా? లేదా? అనే విషయంపై చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక సమాచారం లేదు. పవన్ కల్యాణ్ 33వ సినిమాకు సంబంధించిన వార్తలు ప్రస్తుతం అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచుతున్నాయి. దర్శకుడు, హీరోయిన్, చిత్రీకరణ ప్రారంభ తేదీ, కథాంశం వంటి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.



నాతో క్షమాపణలు చెప్పించారు.. ఇప్పుడు అవే పనులు బహిరంగంగా చేస్తున్నారు: అనుపమ ఆవేదన!

ప్రముఖ టాలీవుడ్ యంగ్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ సోషల్ మీడియా వేదికగా పెట్టిన ఒక ఆవేదనభరితమైన పోస్ట్ ప్రస్తుతం సినీ వర్గాల్లోనూ, నెట్టింటనూ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సమాజంలో మరియు ఆన్‌లైన్ వేదికలపై మనుషుల ప్రవర్తనలో కనిపిస్తున్న డబుల్ స్టాండర్డ్స్ తనను ఎంతగానో బాధిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ఎవరి పేర్లను నేరుగా ప్రస్తావించనప్పటికీ, ఆమె పంచుకున్న ఆ భావోద్వేగపు మాటలు ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ఒకప్పుడు తాను చేసిన కొన్ని చిన్న చిన్న పనులను లేదా సాధారణమైన విషయాలను తీవ్రంగా తప్పుపట్టి, తనను నిందితులుగా భావించేలా చేసిన కొందరు వ్యక్తులే.. ఇప్పుడు అదే పరిస్థితుల్లో పాత్రలు తారుమారైనప్పుడు అవే పనులను బహిరంగంగా చేస్తుండటం విచిత్రంగా ఉందని ఆమె ఎత్తిచూపారు. సంతోషంగా ఉండటం, ఇష్టమైన వారిని మనసారా మెచ్చుకోవడం వంటి చిన్న విషయాలను కూడా కొందరు కావాలనే తప్పుగా చిత్రీకరించారని, పదేపదే ఇతరులకు వివరణలు ఇచ్చుకునేలా చేసి తనను క్షమాపణలు చెప్పే దయనీయ స్థితికి నెట్టారని ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, గతంలో తాను చేస్తే తప్పుగా చూపించిన అవే పనులను ఇప్పుడు ఇతరులు ఎలాంటి మొహమాటం, సంకోచం లేకుండా బహిరంగంగా చేస్తున్నారని ఆమె అన్నారు. దీన్ని బట్టి చూస్తే సమస్య అసలు మనం ఏం చేశామన్నది కాదని, అది ఎవరు చేశారన్నదే ఇక్కడ ముఖ్యం అని తనకు స్పష్టంగా అర్థమైందని అనుపమ వాపోయారు. ఇక ఇదే సమయంలో తన సోషల్ మీడియా ఫాలోవర్స్ మరియు నెటిజన్లకు ఆమె ఒక విజ్ఞప్తి చేస్తూ.. తాను ఎవరి కామెంట్‌కు రిప్లై ఇచ్చానో బేరీజు వేస్తూ విశ్లేషణలు చేయవద్దని, అనవసరమైన ట్యాగ్‌లు, మెసేజ్‌లతో తనను ఇబ్బంది పెట్టవద్దని కోరారు. తనకు సోషల్ మీడియా ప్రపంచానికి అతీతంగా నిజ జీవితంలో ఎన్నో సొంత బాధ్యతలు, వ్యక్తిగత పోరాటాలు ఉన్నాయని, కేవలం సోషల్ మీడియాలో ఆన్‌లైన్ ఇమేజ్ కోసం నటిస్తూ బతకలేనని ఆమె కుండబద్దలు కొట్టారు. కొద్ది రోజుల క్రితం తాను ఒక ప్రేమ వ్యవహారం మరియు వ్యక్తిగత కారణాల వల్ల తీవ్రమైన మానసిక ప్రశాంతత కోల్పోయానని అనుపమ స్వయంగా వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు సరిగ్గా అదే కోణంలో ఆమె ఈ తాజా పోస్ట్ పెట్టడంతో, అసలు ఈ వ్యాఖ్యలు ఎవరిని ఉద్దేశించి చేశారనే దానిపై నెటిజన్లు రకరకాలుగా చర్చించుకుంటూ సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ చేస్తున్నారు.



ప్రభాస్ 'ఫౌజీ' షూటింగ్‌పై కీలక అప్‌డేట్.. నవంబర్ 3 నుంచి మళ్లీ సెట్స్‌లోకి పాన్ ఇండియా స్టార్!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ వరుస భారీ చిత్రాలతో అభిమానులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం ఆయన చేతిలో పలు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు ఉండగా, వాటిలో దర్శకుడు హను రాఘవపూడితో చేస్తున్న 'ఫౌజీ' సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాకు సంబంధించి తాజాగా ఓ ఆసక్తికరమైన అప్‌డేట్ బయటకు వచ్చింది. కొంతకాలం విరామం తర్వాత ఈ సినిమా చిత్రీకరణను తిరిగి ప్రారంభించేందుకు ప్రభాస్ సిద్ధమయ్యారు. ప్రస్తుతం 'కల్కి 2' చిత్రీకరణలో పాల్గొంటున్న ప్రభాస్.. త్వరలోనే 'ఫౌజీ' సెట్స్‌లోనూ అడుగుపెట్టనున్నారు. నవంబర్ 3, 2026 నుంచి ఈ సినిమా షూటింగ్ తిరిగి ప్రారంభం కానున్నట్లు సమాచారం. ఇప్పటికే చిత్రీకరణ తుది దశకు చేరుకున్న నేపథ్యంలో మిగిలిన భాగాన్ని త్వరగా పూర్తి చేయాలని చిత్ర బృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల విడుదలైన 'ఫౌజీ' గ్లింప్స్ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని పెంచింది. ప్రభాస్ లుక్, సినిమా నేపథ్యం, యాక్షన్ అంశాలు అభిమానులను ఆకట్టుకున్నాయి. దీంతో ఈ సినిమా ఎప్పుడు థియేటర్లలోకి వస్తుందా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. హను రాఘవపూడి ఈ సినిమాను పీరియాడిక్ నేపథ్యంలో భారీ చారిత్రక యాక్షన్ డ్రామాగా రూపొందిస్తున్నారు. సాధారణ కమర్షియల్ కథలకు భిన్నంగా చారిత్రక నేపథ్యం, భావోద్వేగాలు, యాక్షన్ అంశాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ కోసం ప్రభాస్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రంలో ప్రభాస్‌కు జోడీగా ఇమాన్వి నటిస్తోంది. ప్రముఖ సంగీత దర్శకుడు విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, జయప్రద వంటి సీనియర్ నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. 'ఫౌజీ' చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ సినిమా బడ్జెట్ రూ.700 కోట్లకు పైగా ఉంటుందని వార్తలు వినిపిస్తున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ప్రభాస్ పాన్ ఇండియా క్రేజ్, హను రాఘవపూడి దర్శకత్వ శైలి, భారీ తారాగణం సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం 'ఫౌజీ' చిత్రాన్ని 2027 మార్చి 19న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్ర బృందం ప్రణాళిక సిద్ధం చేసింది. షూటింగ్ తిరిగి ప్రారంభం కానుండటంతో నిర్మాణ పనుల్లో వేగం పెరగనుంది. అయితే చిత్రీకరణ, ఇతర నిర్మాణానంతర పనులు అనుకున్న సమయానికి పూర్తయితేనే ఈ విడుదల తేదీ సాధ్యమవుతుంది.